Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:03 | సంచిక:29 | గురువారం | మార్చి 12, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.03 | Issue No.29 | Thursday | 12, December 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana



## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

### -నరేంద్రమోదీ ఆగ్రహం

న్యూఢిల్లీ:ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు.

మిగతా 2లో

# రైతన్నకు ప్రోత్సాహమిద్దాం

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు

ప్రజల ప్రాణాల పట్ల అలక్ష్యం వహించడం

అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్

ప్రభుత్వం పని చేసేది పేదల కోసం...

సంపన్నుల కోసం కాదు

విద్యుత్ వినియోగదారులు...

విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణా

### 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2 పేజీలో



ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపట్టాలి...

ప్రజల్లో అవగాహన పెంచాలి

పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్

జల్ జీవన్ మిషన్ గడువు పెంచడం శుభ పరిణామం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే.. వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్రమంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రకటించారు. రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాం గానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

## కలిసి పనిచేద్దాం.. సాధిద్దాం



క్వాంటం వ్యాలీ ప్రపంచానికి ఆదర్శంగా నిలవబోతోంది

2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా ఏపీ

ఎదగబోతోంది

రూ.55 లక్షల తలసరి ఆదాయ సాధన దిశగా ప్రయత్నాలు

ప్రభుత్వ ఆశయాలు సాధనకు అధికారులు కృషి చేయాలి

వాట్సాప్‌గవర్నెన్స్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిఫలించేవిదంగా అధికారులు అంతా కలిసి పనిచేసి, కలిసి సాధించేలా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను జిల్లా కలెక్టర్లకు వివరించారు. ప్రభుత్వ విధానాలను మరింత మెరుగైన రీతిలో అమలు చేసేందుకు అధికారుల పనితీరు మదింపు వేసేందుకు ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రూ.55 లక్షల తలసరి ఆదాయం సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరముందని చెప్పారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా రాష్ట్రం పయనిస్తోందన్నారు.

2లో

## రైతుల పేరుతో జగన్ అబద్ధాల రాజకీయాలు



- రైతుల కోసం పనిచేయని వారు ఇప్పుడు విమర్శలా? అంటూ మండిపాటు
- గత ఐదేళ్లు రైతులు గుర్తుకురాలేదు ఇప్పుడు ఈ నాటకం ఎందుకు?
- రైతన్నల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు ఇక సాగవు
- రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది

-మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో వ్యవసాయం, రైతుల సమస్యలపై ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిప డ్డారు. రైతుల పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్‌కు అలవాటైపోయిందని ఆయన ఓ ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లలో రైతు భరోసా పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్, తన పాలనలోనే రైతులకు ఇవ్వాల్సిన అనేక చెల్లింపులను నిలిపివేసిన విషయం ప్రజలు మరిచిపోలేదని మంత్రి అన్నారు.

ఇప్పుడు అదే విషయంపై నైతిక హక్కు ఉన్నట్లు మాట్లాడటం జగన్ రాజకీయ కపటత్వానికి నిదర్శనమన్నారు. రైతులకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు.గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం రాష్ట్రం ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000ను మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు.

2లో



## వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదు

### కేంద్రం కీలక ప్రకటన

ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం

న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.

మిగతా 2లో



## రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కు ముందడుగు

నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి లోకేష్ శంకుస్థాపన

ప్రపంచంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ను అభివృద్ధి చేయనున్న సంస్థ

మొదటి దశ లో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికిపైగా ఉద్యోగాల కల్పన

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడం పాటు దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగు పడింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వెలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద ప్రపంచంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ను ఏర్పాటుచేయనుంది. భారతదేశ సముద్ర, రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థలో ఈ ప్రాజెక్ట్ మైలురాయిగా నిలవనుంది. అధునాతన సముద్ర సాంకేతిక తను ప్రోత్స హించడంతో పాటు మత్స్యరంగాన్ని బలోపేతం చేయను న్నారు. స్వయం ప్రతిపత్తి గల మారిటైం షిప్ యార్డ్ గా దీనిని అభివృద్ధి చేయనున్నారు. ఏపీ తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ అండ్ స్కిల్స్ ఎకోసిస్టమ్ ను ఈ ప్రాజెక్ట్ బలోపేతం చేస్తుంది. మెరుగైన తీర ప్రాంత నిఘాతో పాటు తీర ప్రాంత భద్రత, రక్షణ సంసిద్ధతకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దనున్నారు.

మిగతా 2లో..

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ

మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం

చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు



చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా

స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం

న్యూఢిల్లీ:లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు.అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

# రైతన్నకు ప్రోత్సాహమిద్దాం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-
ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే.. వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్రమంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రకటించారు. రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాం గానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ప్రచారం కల్పించాలని.. అలాగే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇదే సందర్భంగా ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని.. పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రతీ మూడు నెలలకూ పాలనా అంశాలపై సమీక్ష చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఉన్న పరిమిత వనరులతోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తున్నాం. గతంలో కా ర్యాలయాల్లో కూర్చుని ఫైల్స్ రాసే పరిస్థితి నుంచి వర్చువల్ పని విధానాన్ని తీసుకువచ్చాం. గడచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకువచ్చాం. ప్రభుత్వం తెచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. వీటి అమలులో ఉదాసీనత వద్దు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా తెచ్చిన 10 సూత్రాలు అమలు చేస్తే సుపరిపాలన అందిం చేందుకు వీలవుతుంది. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా పారదర్శకంగా అమలు చేయాలి. 13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. కేంద్రం ఇచ్చే వాటితో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్ము జమ చేస్తుంది. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లాం. ప్రజల్లోకి వెళ్లి... ఈ పథకం గురించి చెప్పాలి.. డబ్బులు విడుదల చేస్తున్నామని వివరించాలి. ఖరీఫ్ సాగు కోసం మే 15 తేదీన నీటిని విడుదల చేస్తున్నాం. సీజన్లో ముందుగానే నీరు ఇస్తాం. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదాం. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ వ్యవసాయ దారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలి"అని ముఖ్యమంత్రి సూచించారు.

### భూ వివాదాలు లేకుంటే 70 శాతం సమస్యలు తీరినట్టే...

"ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తాం. జూన్ నెలలో మరికొన్ని ఇళ్లను లబ్దిదారులకు ఇస్తాం. ఇల్లు, ఇంటి జాగా కూడా మూడేళ్లలో ఇవ్వాల్సి ఉంది. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు అమలు చేయబోతున్నాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారు. తొలిసారి ట్రూ డౌన్ చేశాం. రూ.4,600 కోట్ల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తాం. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నాం. సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్థంగా అమలు చేయాలి. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలి. విద్యుత్ వినియోగదారులు.. విక్రయదారులుగా మార్చేలా రూపొం దించిన ప్రణాళికను సక్సెస్ చేయాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్లను తయారు చేశాం. వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకుందాం. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశం. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయి. ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ 90 రోజుల పాటు నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలి. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుంది. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తాం. 30 ఏళ్ల క్రితం నేనే శంకుస్థాపన చేశాను. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలి. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయి. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలి. అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలి. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రజల ప్రాణాల పట్ల ఉదాసీనత ఉంటే సహించం

"శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం కల్తీ పాలు, వేట్లపాలెం బాణాసంచా లాంటి ఘటనలు బాధాకరం. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవరు వ్యవహరించినా కఠినంగా ఉంటాం. స్వార్థపరుల చేతుల్లోకి పరిస్థితులు వెళ్లడానికి వీల్లేదు. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తు న్నాయి...? బాణా సంచా నిబంధనలకు విరుద్ధం గా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారు..? కలెక్టర్లు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలి. దీనిపై పోర్టల్ తయారు చేసి ఆన్ లైన్ లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలి. క్షేత్ర స్థాయి అధికార యంత్రాం గాన్ని అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లే... ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం పని చేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. సంజీవని ప్రాజెక్టును సమర్థంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు స్క్రీనింగ్ లో తేలింది. ప్రతీ ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలి. గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయాం. శాశ్వత పరిష్కారంగా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండాల్సింది. జేజేఎం కింద కేవలం రూ. 2 వేల కోట్ల నిధులను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలని కేంద్రా న్ని కోరాం. పాత స్కీంను రూ. 28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకూ పొడిగించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు ఇచ్చేలా కనెక్టు చేయాలి. స్థానిక నీటి వనరుల నుంచి నీటిని అందించేలా చూడాలి. 2 ఏళ్లలో జేజేఎం పథకాన్ని పూర్తి చేసుకుని ప్రతీ ఇంటికీ కుళాయి ఇవ్వండి. పైప్ లైను వేయడం కోసం రోడ్లను తవ్వేసి మళ్లీ సరి చేయకుండా వదిలేస్తున్నారు. ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే. మేజిక్ డ్రెయిన్లను కూడా వేగంగా చేయండి. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు కూడా అమల్లోకి వస్తున్నాయి. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ మార్చి 15కు ప్రారంభం అవుతుంది. కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలి. అమరావతి ప్రాంతంలో ఇరువైపులా చెట్లు, పూలతో రోడ్లు అత్యంత రమణీయంగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలు కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

### ఈ నెల 23వ తేదీన ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన

"పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ. డేటా డ్రివెన్ గవర్నెన్సు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలి. డిజిటల్ లిటరసీని పెంచేలా ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకుందాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోండి. సెప్టెంబరులో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరి ముందు పెడతామని చెప్పాం. దానికి అనుగుణంగా కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలి. మార్చి 23వ తేదీన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును శంకుస్థాపన చేయబోతున్నాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయి. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించాం. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలి. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలి. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీపై చర్చ జరగాలి. పీ4 కూడా ఓ గేమ్ ఛేంజర్. ఇది టేకాఫ్ కావడానికి కొంత సమయం పడుతుంది కానీ మంచి ప్రయోజనాలు వస్తాయి. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలి. 2047కి రూ.55 లక్షల తలసరి ఆదాయం వచ్చేలా చూడాలి. మహిళ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్ తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలి. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోంది. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారు. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తుల ధరలు ఈ కారణంగా పడిపోతున్నాయి. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలి. శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో కేపీఐలు మెరుగుపడాలి. రూ.20 లక్షల కోట్లకు స్థూల ఉత్పత్తి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 15.1 శాతం మేర వృద్ధిరేటు లక్ష్యాన్ని కూడా సాధించేలా చర్యలు చేపడుతున్నాం. మన యువతకు నైపుణ్యాభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఏఐ, క్వాంటం లాంటి సాంకేతికతలోనూ మన యువతకు నైపుణ్యాలు పెరగాలి. జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇంఛార్జి మంత్రులు, కార్యదర్శులు ఈ లక్ష్యాలపై దృష్టి సారించాలి."అని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రష్యా ఆయిల్ అమెరికా భిక్ష కాదు.. అది భారత్ సార్వభౌమ హక్కు!




ప్రపంచ రాజకీయ యవనికపై శక్తుల సమతుల్యత వేగంగా మారుతోంది. ఒకప్పుడు ఏకధ్రువ ప్రపంచంగా ఉన్న అంతర్జాతీయ వ్యవస్థ నేడు బహుధ్రువ ప్రపంచంగా రూపాంతరం చెందుతోంది. అయినప్పటికీ పాశ్చాత్య దేశాలలోని కొందరు నాయకులు ఇంకా పాతకాలపు 'వలసవాద ఆధిపత్య' భావజాలం నుండి బయటపడలేకపోతున్నారనేది స్పష్టమవుతోంది. ఇటీవల వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై స్పందిస్తూ అది తాము ఇచ్చిన "తాత్కాలిక అనుమతి" అన్నట్లుగా మాట్లాడటం భారత దౌత్య వర్గాల్లోనే కాక సామాన్య ప్రజల్లోనూ తీవ్ర అసహనాన్ని కలిగించింది.ఒక స్వతంత్ర, సార్వభౌమ దేశం తన అవసరాల కోసం ఏ దేశంతో వ్యాపారం చేయాలి అనేది ఆ దేశ అంతర్గత విదేశాంగ విధాన నిర్ణయం. దీనికి మరో దేశం నుండి "అనుమతి" తీసుకోవాల్సిన అవసరం ఏముంది? భారత్ అమెరికాకు మిత్రదేశమే కావచ్చు.. కానీ అది ఒక అధీన దేశం కాదు. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి, తన ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే పూర్తి హక్కు ఉంది. అమెరికా వ్యాఖ్యలు భారత సార్వభౌమాధికారాన్ని తక్కువ చేసి చూపేలా ఉన్నాయి. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. దేశ పారిశ్రామిక రంగానికి, రవాణాకు కోట్లాది మంది సామాన్యుల జీవన ప్రమాణాలకు తక్కువ ధరలో ఇంధనం అందుబాటులో ఉండటం అత్యవసరం. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్ని తాకిన వేళ రష్యా భారత్‌కు తక్కువ ధరకే క్రూడ్ ఆయిల్‌ను ఆఫర్ చేసింది. ధరల భారంతో కుంగిపోకుండా ఉండటానికి భారత్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. ఇది పూర్తిగా మార్కెట్ ఆధారిత ఆర్థిక నిర్ణయం తప్ప ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవు.చిత్రమేమిటంటే రష్యాపై ఆంక్షలు విధించాలని భారత్‌కు హితబోధ చేస్తున్న యూరప్ దేశాలు కూడా తమ అవసరాల కోసం రష్యా గ్యాస్ మరియు చమురుపై ఆధారపడుతున్నాయి. తమ అవసరాలకు ఒక నీతి, భారత్ వంటి దేశాల అవసరాలకు మరో నీతి అన్నట్లుగా పాశ్చాత్య ధోరణి ఉంటోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని "అమెరికా భిక్ష"గా చిత్రీకరించడం దౌత్యపరమైన అహంకారమే అవుతుంది.
వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి భారత్-అమెరికా సంబంధాలు గత దశాబ్ద కాలంలో రక్షణ, సాంకేతికత మరియు క్వాడ్ వంటి వేదికలపై ఎంతో బలపడ్డాయి. అయితే, భారత్ ఎప్పుడూ తన 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి' ని వదులుకోలేదు. అమెరికాతో స్నేహం చేస్తూనే రష్యాతో తనకున్న పాతకాలపు సంబంధాలను భారత్ కొనసాగిస్తోంది. ఏ వర్గంలోనూ చేరకుండా కేవలం "భారత ప్రయోజనాలే" ఏకైక ఎజెండాగా విదేశాంగ విధానాన్ని నడిపిస్తున్న ఘనత ప్రస్తుత దౌత్యానికే దక్కుతుంది.భారత్ ఒక ఉదయిస్తున్న ప్రపంచ శక్తి. అది ఎవరి వద్దో మోకరిల్లే స్థితిలో లేదు. అంతర్జాతీయ సంబంధాలు పరస్పర గౌరవం, సమానత్వం మీద ఆధారపడి ఉండాలి. అమెరికా వంటి దేశాలు భారత సార్వభౌమాధికారాన్ని గౌరవించడం నేర్చుకోవాలి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అనేది అమెరికా పెట్టిన భిక్ష కాదు.. అది ఒక స్వతంత్ర దేశంగా భారత్‌కు ఉన్న హక్కు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గతంలో అన్నట్లుగా.. "భారత్ తన సొంత పక్షాన నిలబడుతుంది, అది అందరి ప్రయోజనాల కంటే తన ప్రజల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుంది." దీంతో ఇప్పటికైనా అమెరికా తన నోటిదురుసును కంట్రోల్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఇరాన్, అమెరికా యుద్ధాన్నికాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

## వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదు

గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట..

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

## కలిసి పనిచేద్దాం.. కలిసి సాధిద్దాం

ప్రభుత్వ సేవల కోసం పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి మొబైల్ ఫోను ద్వారానే ప్రభుత్వ సేవలన్నీ పొందేలా ముఖ్యమంత్రి ఒక సదాశయంతో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చారన్నారు. దీన్ని ప్రజలంతా సమర్థవంతంగా ఉపయోగించుకునేలా, మనమిత్ర ఎక్కువగా వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావడానికి అవసరమైన సంస్కరణలు, చర్యలు, విధానాలను సమగ్రంగా అవలంభించాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సమర్థంగా అమలు చేయడం ద్వారానే ప్రజలకు ప్రయోజనాలు అందుతాయన్నారు. క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో కంప్యూటింగ్ రంగంలో అమరావతి దేశంలోనే అగ్రస్థానంలోనే నిలుస్తోందని చెప్పారు. క్వాంటం వ్యాలీ దేశానికి, ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రూపొందించిన విధనాలు, లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసేలా ఈ కలెక్టర్ల సదస్సు ఉపకరిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్ని, నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేద్దామని తెలిపారు. పీపీపీ విధానంలో కూడా వివిధ ప్రాజెక్టులను అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిచేలా పనిచేద్దామన్నారు. ప్రైవేటు రంగాన్ని అనుమాన కోణంలో చూడవద్దని కోరుతున్నా, వారిని కూడా పాలనలో భాగస్వామ్యం చేసి, సత్ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు.

## రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కు ముందడుగు

దేశీయంగా రక్షణ రంగ సాంకేతికత అభివృద్ధికి ఈ కేంద్రం మద్దతుగా నిలవనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికిపైగా ఉద్యోగాల కల్పనఅటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు సాగర్ డిఫెన్స్ సంస్థ మొదటి దశ లో రూ.45 కోట్ల పెట్టుబడి తద్వారా 750 మందికిపైగా ఉద్యోగాల కల్పన జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద మొదటి దశ కింద 29.58 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రండ్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ కేంద్రం ద్వారా షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు 750 కు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అన్ మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికిల్స్ రంగంలో పేరుగాంచింది. ఈ సంస్థ భారత నౌకాదళం, ఐడెక్స్(iDEX), ఇతర భద్రతా సంస్థలతో కలిసి పనిచేస్తోంది. అటానమస్ మారిటైం షిప్ యార్డ్ అత్యాధునిక పారిశ్రామిక సదుపాయం. ఇది మానవ రహిత, స్వయంప్రతిపత్తి కలిగిన ఉపరితల, నీటి అడుగున నౌకల నిర్మాణం, ఏకీకరణ పరీక్ష, అలాటే వాటి లైఫ్ సైకిల్ సపోర్ట్ కోసం రూపొందుతుంది. ఇందులో ఇంటిలిజెంట్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేస్తారు. ఆధునిక నౌకాదళ కార్యకలాపాలకు షిప్ యార్డ్ కీలకం కానుంది. ఈ ప్రాజెక్ట్ బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్ ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్ గా నిలపనుంది.

## రైతుల పేరుతో జగన్ అబద్ధాల రాజకీయాలు

ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ చేశామని, ఈ నెల 13వ తేదీన మూడో విడత నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో జగన్ వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990.06 కోట్ల ఆర్థిక భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆయన వెల్లడించారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.2025–26 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. 2019–24 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. మిర్చి, శనగ, మొక్కజొన్న, అరటి పంటల ధరల విషయంలో కూడా జగన్ రాజకీయ నాటకం ఆడుతున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, వాటిని ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రైతులకు మేలు చేశామని చెప్పుకునే జగన్ పాలనలోనే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని మంత్రి గుర్తు చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు మాట్లాడటం రాజకీయ స్వార్థమే తప్ప రైతుల పట్ల చిత్తశుద్ధి కాదన్నారు. రైతుల పేరుతో అబద్ధాల ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అసత్య ప్రచారాలకు రైతులు కూడా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. 2014 నుండి2019 మధ్యకాలంలో 6.58 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 5.92 లక్షల మంది రైతులకు బిందు, తుంపర్ సేద్యాన్ని రూ 2786 కోట్లతో అమలు చేయడం జరిగింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రూ 1984 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేశారు. ఐదు సంవత్సర కాలంలో రెండు సంవత్సరాలు 2020-22 సంవత్సరాలలో ఈ పథకం అమలను పూర్తిగా నిలిపివేశారు.అంతేకాకుండా ఈ పథకం అమలకు సంబంధించి రూ 1166 కోట్లు బకాయిలను మిగిల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి న నాటి నుండి ఇప్పటివరకు 2.33లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 2.10 లక్షల మంది రైతులకు, మైక్రో ఇరిగేషన్ పథకాన్ని రూ 1857 కోట్లు వెచ్చించి విస్తరించడం జరిగింది .వరి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు కూటమి ప్రభుత్వం పెంచిందని చెప్పారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది రైతుల కుటుంబాలకు చెల్లించకుండా మిగిలిపోయిన రూ.5.67 కోట్ల నష్టపరిహారాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదేవిధంగా మరో 214 మంది రైతుల కుటుంబాలకు రూ.14.98 కోట్ల నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యానవన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కూడా రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని చెప్పారు. అదేవిధంగా గతంలో సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1.21 లక్షల మంది రైతులకు రూ.147.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి వలన నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

ప్రజాభూమి

జనరల్ 3

గురువారం 12, మార్చి 2026

# కాజులూరు మండలానికి ఇద్దరు ఎంఈఓలు- అయినా సమాచారం ఇవ్వరు

- దగ్గర పడుతున్న పదో తరగతి పరీక్షలు.
- ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి.
- సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్య ధోరణిలో వారికి వారే సాటి.
- ఆఫీసుల్లో దొరకరు- ఫోన్లు ఎత్తరు.
- కాజులూరు మండలంలో విద్యాశాఖ అధికారుల పరిస్థితి ఇది.







ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

పదవతరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో కాజూలూరు మండలానికి అధికారికంగా ఇద్దరి ఎంఈఓ లు ఉన్నప్పటికీ విద్యాశాఖకు సంబంధించి సమాచారం ఇవ్వడంలో వీరు నిర్లక్ష్య ధోరణితోటి వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల మార్చి 16 నుండి ఏప్రిల్ 1 తారీఖు వరకు జరగనున్న పదవ తరగతి, అలాగే మార్చి 16 తారీకు నుండి 28వ తారీకు వరకు ఓపెన్ ఇంటర్, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు మండలంలో ఏర్పాట్లు విషయంలో ఎటువంటి సమాచారం వీరు నుంచి రాలేదు కదా పత్రికా విలేఖరిగా తనుబాధ్యతో సమాచాకోసం ఆఫిసుకు వెళితే ఎంఈఓ కార్యాలయంలో వీరు ఇద్దరూ లేకపోవడంతో ఇప్పటివరకు సమగ్రమైన సమాచారం సేకరేకరించలేకపోవడం దురదృష్టకరం. అయినా ఫోన్లో అయినా సంప్రదిద్దాం అంటే ఫోన్లు రింగ్ అవుతాయి కానీ ఫోన్లు ఎత్తరు ఇది కాజులూరు మండలంలో విద్యాశాఖాదికారులుగా పనిచేస్తున్నగా 1 డి.డేవిడ్,2 పి.జాన్ లు పరిస్థితి. కాజులూరు మండల పరిధిలో 11 ప్రభుత్వ పాఠశాలు, మరో 5 ప్రైవేటు పాఠశాలు ఉన్నాయి . అయితే ఆయా పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్నారో అధికారులనుంచి కచ్చితమైన సమాచారం లేదు. అసలు మండల పరిధిలో జరిగే పదవతరగతి పరిక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఉందా? లేదా?అన్న సమాచారం అయితే ఇప్పటి వరకూ లేదు.ఇక్కడ జరోగే ఈ పరీక్షా కేంద్రాలలో సిట్టింగ్, ఫర్నిచర్లు, త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్, అన్ని సదుపాయాలు ఉన్నాయా లేవా అని ఇన్విజిరేటర్లు, బీప్ సూపర్టెంట్లు ఏర్పాటు చేసుకునే విదంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మాస్ కాపింగుకు తావు లేకుండా పకడ్బందీ గా పరీక్షలు నిర్వహించేందుకు ప్రతి సెంటర్కు ఒక స్పెషల్ ఆఫీసర్ ని నియమిస్తూ ప్రభుత్వ అధికారులు సన్నహాలు మూమ్మరం చేస్తున్న సందర్భంలో ఆవివరాలుపై ఇప్పటి వరకూ కచ్చితమైన సమాచారం కాజులూరు మండలంలో అధికారులు అడిగినా చెప్పడానికి అందుబాటులో లేరు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపే ఈపరీక్షలు సజావుగా నిర్వహించేలా చేయాలన్న ఆలోచన ఉందో లేదో తెలియడం లేదు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలు గత సంవత్సరం కంటే ఈ సంవత్స రం అధిక శాతం ఉత్తీర్ణత సాధించే విదంగా జిల్లా ఉన్నతాధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నప్పటికీ ఇక్కడ మండల స్థాయిలో ఎంఈఓల్లో చలనం లేకపోవడం విశేషం.

## న్యూఢిల్లీలో రాష్ట్ర జాతీయ మహిళా ప్రతినిధుల సదస్సు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



న్యూ ఢిల్లీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ నిర్వహించబడుతున్న రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ (ఆర్ జి ఏ ఎస్) పరిధిలో జాతీయ మహిళా ప్రజాప్రతినిధుల సదస్సు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇండియా వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు.అలాగే ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా పరిష త్ వైస్ చైర్‌పర్సన్, పలు మండలాల ఎంపీపీలు, గ్రామాల సర్పంచ్‌లు కూడా పాల్గొ న్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల్లో మహిళా నాయకత్వం బలోపేతం, గ్రామ స్వరాజ్ సాధనలో మహిళల పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరిగాయి. మహిళా ప్రజాప్రతినిధులు తమ అనుభవాలను పంచుకొని గ్రామ పాలనలో మహిళల పాత్రను మరింత బలపరచాలని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, స్థానిక సంస్థల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామ స్వరాజ్ లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.

## ఉమెన్ ఎక్స్ లెన్స్ అవార్డు గనివేడ సింధూర ఖైరతాబాద్ లో ప్రధానం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు సింధు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గనివేడ సింధూర కు, 8 తేదీన పాన్ ఇండి యన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యం ఉమెన్ ఎక్స్ లెన్స్ అవార్డు దక్కింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు తెలుగు వర్సిటీలో ఘనంగా మాజీ ఎంపీ, మాజీ గవర్నర్ హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిధిగా భాస్కర ఆడిటరియం, బిర్లా సైన్స్ మ్యూజియం ఆడిటోరియం, ఖైరతాబాద్ నందు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా అద్దంకి రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అవార్డ్స్ లో భాగంగా సింధు చారిటబుల్ ట్రస్ట్, ఏలూరు చైర్మన్ గనివేడ సింధూరకి ఏలూరు, కృష్ణా,తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో చేసిన అనేక సేవలు, స్వచంద కార్యక్రమాలకు గాను ఉమెన్ ఎక్సలెన్స్అవార్డు తో సత్కరించారు.ముఖ్య అతిధిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... సమాజంలో మహిళల పాత్ర విస్మ రించలేనిదని అన్నారు. వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలందించిన 25 మంది మహిళలకు విమెన్ ఆఫ్ ఎక్సలెన్స్ - 2026 అవార్డులతో సత్కరిం చారు. కార్యక్రమంలో లుక్ అప్ ట్రెంజ్ డైరెక్టర్ కాం తిరేఖ,టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ధారావత్ బాలసాని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ (దాళ్వా) సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి

- గత ధాన్యం కొనుగోలులో ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, రబీ ధాన్యం కొనుగోలులో మంచి లక్ష్యాలు సాధించాలి.
- ఆరుగాలం శ్రమించిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా గిట్టుబాటు ధర పొందేలా అవగాహన సదస్సులు నిర్వహించాలి.
- జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్లో బుధవారం రబీ (దాళ్వా) సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా జాయింటు కలెక్టరు డా.యం. జె.అభిషేక్ గౌడ అధ్యక్షతన సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామస్థాయిలో రైతులందరికీ అవగాహన సదస్సు ద్వారా పూర్తి అవగాహన కల్పించి, ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి అమ్ముకునేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సులభతరం అయిందని 7337359375 ఫోను నెంబరు ద్వారా వాట్సప్ గవర్నెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టరేటులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఫోను నెంబరు 7702003584, టోల్ ఫ్రీ నెంబరు 18004256453 రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ఏ గ్రేడు ఒక క్వింటాలు రూ 2,389/-లు, 75 కేజీలు రూ 1,792/-లు, 40 కేజీలు రూ 956 లు, సాధారణ రకం ఒక క్వింటాలు రూ 2,369/-లు, 75 కేజీలు రూ 1,777/-లు, 40 కేజీలు రూ 948/- లు మద్దతు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు లోబడి ధాన్యం బాగా ఆరబెట్టి శుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రములకు తీసుకువచ్చే విధంగా సంబంధిత శాఖలు అధికారులు రైతులందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1,00,189 ఎకరాలలో వరిపంట ఉండగా, 3,57,907 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ధాన్యం కొనుగోలు టార్గెటును నిర్ణయించవలసి ఉందని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఏ రైతు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువ రేటుకి అమ్ము కోకూడదని స్పష్టం చేశారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని, ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు లేకుశీడా రైతులకు మంచిసేవలు అందించాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల్లో ఉండవలసిన పరికరాలు సిద్ధంగా ఉండేలా చూసుకోవడంతో పాటు రైతు సేవా కేంద్రానికి సంబంధించిన నాణ్యమైన గోనె సంచులు, హమాలీలు, రవాణాకు సంబంధించిన వాహనాలు, అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు కావలసిన తగినన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆయా గ్రామాలు పరిధిలో ధాన్యం దిగుబడిని అంచనాకు అనుగుణంగా మండల, గ్రామ స్థాయిలో ఉన్న సిబ్బందితో ప్రణాళికలను సిద్ధం చేసుకుని ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, క్వాలిటీ గన్ని సంచులు తదితర అవసరమైన సామగ్రి సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలు, రవాణా వాహనాలకు జిపిఎస్ సిస్టం ఉండేలా చూడాలని ఆదేశించారు. చెల్లింపులు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చెయ్యాలని, ఎక్కడ ఒక చిన్న ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో వివరాలు, విధానాలు, గిట్టుబాటు ధరలు, పూర్తి సమాచారాన్ని రైతులకు అర్థమయ్యే విధంగా రైతు సేవా కేంద్రాలలో డిస్ ప్లే చెయ్యాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండేలా పర్యవేక్షణ చెయ్యాలని, రైతు సేవా కేంద్రాలకు వచ్చిన రైతులతో స్నేహభావంతో మెలిగి, లక్ష్యాలను అధిగమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివ రామ మూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, జిల్లా డియస్ వో ఇ.బి. విలియమ్స్, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, డిసివో అరిమిల్లి శ్రీనివాసు, జిల్లా మార్కెటింగు అధికారి యం.డి.వి. శ్రీనివాస రావు, శాస్త్రవేత్త యం.గిరిజారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసంతవాడలో 'ఉపాధి' దోపిడీ పర్వం

- పేదల కడుపు కొట్టి.. బినామీల జేబులు వైనం.
- అంకెలలో గారడీ చేసి అధికారుల బరితెగింపు.
- హోంగార్డుకు, ఆర్టీసీ కండక్టర్క ఉపాధిహామీ వేతనాలు.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.

అవినీతికి అడ్రస్ ఎక్కడైనా ఉందంటే అది 'పెదపాడు' మండలం అని చెప్పక తప్పని పరిస్థితి నెలకొంది. పేదలకు ఉపాధి కల్పించాల్సిన 'ఉపాధి హామీ పథకం' ఇక్కడ అధికారుల పాలిట కామధేనువుగా మారింది. సామాజిక తనిఖీల్లో వెల్లడవుతున్న నిజాలు చూస్తుంటే, పెదపాడు యంత్రాంగం ఎంతటి 'నిధుల భక్షక' ముఠాగా మారిందో అర్థమవుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీ నివేదికలు అధికారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన నిధుల మళ్లింపు, రికార్డుల మాయాజాలం ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. వసంతవాడ లో కొండంత దోపిడీకి నిదర్శనం ఎటువంటి పని ఆధారాలు లేకుండా ఇటీవల జరిగిన సామాజిక నిత్యంలో ఏకంగా 5 వర్క్ ఐడీలతో నిధులు దుర్వినియోగమైనట్టు అధికారులు గుర్తించారు. ఇది పొరపాటు కాదు.. పక్కాగా ప్లాన్ చేసి ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసినట్లుగా కానవస్తుంది. గతంలో వసంత వాడలో జరిగిన సామాజిక తనిఖీలలో రికార్డుల గారడితో ఇక్కడ ఏకంగా ఐదు వర్క్ ఐడీల నిధులపై ఆడిట్ బృందం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అంటే దాదాపు పనులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. హోంగార్డులకూ, ఆర్టీసీ కండక్టర్లకు ఉపాధి కూలీలుగా చేసిఅవినీతినీ మరొక స్థాయికి చేర్చారు. నిరుపేదలు చేసే పనుల్లో ధనవంతులను, ప్రభుత్వ సిబ్బందిని కూలీలు గా చూపి రికార్డులు సృష్టించి జాబ్ కార్డులు మంజూరు చేసి, వారి పేరిట నిధులు డ్రా చేయడం అధికారుల నైచ్యానికి నిదర్శనం. బిల్లులు చెల్లించడం వెనుక ఉన్న సదరు టెక్నికల్ అసిస్టెంట్ తన అనుభవం అంతా రంగరించారు. బిల్లులు దోపిడీ కోసం టెక్నికల్ అసిస్టెంట్ సృష్టించిన వింతలు చూసి ఆడిట్ బృందాలే విస్తుపోయాయి. గ్రామాల్లో నిర్వహించిన




సదస్సులు సమయపాలన పాటించడంలో కూడా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. ప్రభుత్వం నుంచి ఇచ్చిన షెడ్యూల్ కన్నా ముందుగానే తూతూ మంత్రంగా నిర్వహించిన సామాజిక తనిఖీలు. ప్రభుత్వం పేదవానికి పట్టెడు అన్నం పెట్టే దిశగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం మండలంలో పూర్తి నిర్లక్ష్యానికి గురవుతుంది. ఓ ప్రాంతంలో జరిగిన పనులు నాణ్యత లేకపోవడం మరోచోట పనులు జరగకపోయినా బిల్లులు మాత్రం వసూలు చేసుకుని చేబులు దింపుకుంటున్న మండల స్థాయి అధికారులు. ఈ కార్యక్రమానికి అంతా గ్రామస్థాయి నుంచి అంకురార్పణ జరుగుతుంది. అని జరిగిన జరగపోయినా బిల్లులు మాత్రం విడుదల చేయటం దాంట్లో వాటాలు తీసుకోవడంలో మండల స్థాయి అధికారులు పాత్ర చాలా కీలకంగా మారింది. అధికారులు గ్రామాల్లో పనికి నిర్వహించేవారు, పూర్తి బాధ్యతగా వ్యవహరించడం లేదన్న వాదన కూడా అనేక చోట ప్రజల నుంచి కనపడుతున్నాయి.

# ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- సాంస్కృతిక పర్యాటకానికి సరికొత్త రూపు..ఏరోస్ ఇన్నోవేషన్‌తో 'కల్చరల్ ఏఐ' భాగస్వామ్యం
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా నిలపడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్
- ప్రపంచంలోనే మొట్టమొదటి 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ముంబయి లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో రెండో రోజు కీలక చర్చలు
- ఏపీ వారసత్వ సంపదకు డిజిటల్ సొబగులు..పర్యాటక రంగంలో సాంకేతిక విప్లవం తెస్తూ దేవాలయాలు, వారసత్వ కట్టడాల వద్ద పర్యాటకులకు అద్భుతమైన 'డిజిటల్ ఇమ్మర్సివ్' అనుభూతులు కల్పిస్తామని వెల్లడి
- 'క్రియేటర్ ఎకానమీ'లో ఏపీ యువతకు గ్లోబల్ ప్లాట్‌ఫామ్..కళాకారులు, క్రియేటర్లకు బంపర్ ఆఫర్..పర్యాటక రంగంలో సరికొత్త ఉపాధి మార్గాలు కల్పిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్





**ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి/ముంబయి**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కార్యాచరణ వెరసి గ్లోబల్ లీడర్‌గా ఏపీ టూరిజం ఎదిగేందుకు క్రమక్రమంగా అడుగులు పడుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ముంబయి పర్యటనలో ఉన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రెండో రోజు బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో'ఏరోస్ ఇన్నోవేషన్' ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందంతో ఫలప్రదమైన సమావేశాన్ని నిర్వహించారు.

**ప్రపంచ స్థాయి కల్చరల్ ఏఐ ఎకోసిస్టమ్**

భారతీయ సంస్కృతి, పురాణాలు, భాషలు, కథా సంప్రదాయాలను లోతుగా అర్థం చేసుకునేలా రూపొందించిన ఏరోస్ ఇన్నోవేషన్ యొక్క 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచంలోనే మొదటి 'కల్చరల్ ఏఐ' పర్యాటక వ్యవస్థను అభివృద్ధి చేసే అంశంపై మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ అత్యాధునిక సాంకేతికత ద్వారా మన రాష్ట్ర సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అద్భుతమైన డిజిటల్ పర్యాటక అనుభూతులు**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని పురాతన దేవాలయాలు, చారిత్రక వారసత్వ కట్టడాలు, గొప్ప సాంస్కృతిక గాథల చుట్టూ పర్యాటకులకు అద్భుతమైన 'ఇమ్మర్సివ్ డిజిటల్ జర్నీ' అనుభూతులను అందించడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశ్యం. పర్యాటకులు కేవలం సందర్శించడమే కాకుండా మన చరిత్రను డిజిటల్ మాధ్యమంలో అనుభూతి చెందేలా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది," అని పేర్కొన్నారు.

**యువతకు ఉపాధి - 'క్రియేటర్ ఎకానమీ'కి ఊతం**

ఈ భాగస్వామ్యం కేవలం పర్యాటకానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని యువ కళాకారులు, కథకులు, డిజైనర్లు, సినీ నిర్మాతలు, డిజిటల్ క్రియేటర్లకు అంతర్జాతీయ వేదికను కల్పిస్తుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. తద్వారా అభివృద్ధి చెందుతున్న 'క్రియేటర్ ఎకానమీ' (సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ), విస్తృతమైన 'ఆరెంజ్ ఎకానమీ'లో ఆంధ్రప్రదేశ్ యువత కీలక పాత్ర పోషించి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

**గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్..ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ వారసత్వం**

సాంకేతికత, సంస్కృతి, పర్యాటక రంగాలను అనుసంధానం చేస్తూ కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించే దిశగా ఏరోస్ ఇన్నోవేషన్ మరియు ఏపీ పర్యాటక శాఖ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఇమ్మర్సివ్ హెరిటేజ్ టూరిజంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెడతామని, సృజనాత్మక వ్యవస్థాపకతకు కొత్త మార్గాలను ఈ ప్రాజెక్ట్ సుగమం చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఏరోస్ యూనివర్స్, ఏరోస్ నౌ సీఈఓ విక్రమ్ తన్నా, ఏరోస్ ఇన్నోవేషన్ గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పియూష్ భాటియా, ఏరోస్ వెల్నెస్ ఆర్ అండ్ డి సీఈఓ డాక్టర్ శిల్పా దేశాయ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున ఏపీ టూరిజం అథారిటీ డిప్యూటీ సీఈఓ ఎ. శ్రీనివాస్, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్, సీనియర్ కన్సల్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 12, మార్చి 2026

## ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

లైన్‌మ్యాన్ దివస్ సందర్భంగా విద్యుత్ శాఖలో ఉత్తమ సేవా పురస్కారం పొందిన సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (రి.నెం.1104) జంగారెడ్డిగూడెం డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం జీలుగుమిల్లి సబ్ డివిజన్ కార్యాలయం వద్ద సన్మానించారు.కుక్కునూరు, వేలేరుపాడు సెక్షన్లలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం కృషి చేసిన లైన్‌మన్ తగరం వెంకట రత్నం, జూనియర్ లైన్‌మన్లు కె. సంకురు, కె. అనురామ్, కె. ముఖేష్, కె. రామచంద్రరావులను డివిజన్ అధ్యక్షుడు మడకం రాంబాబు, కార్యదర్శి సిహెచ్ రాజు, సహాయ కార్యదర్శి వై.వి. భాస్కర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వి. జగన్ మోహన్ రావు సన్మానించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సమయంలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. సెల్‌ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా లైన్ క్లియర్ తీసుకోవడం వల్ల విధుల్లో జాప్యం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 23 వేలు ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల క్రమం తప్పకుండా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ మార్చి నెల సాయంగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం, చింతదిబ్బ గ్రామానికి చెందిన చెల్లుబోయిన భాగ్యవతి 60 సంవత్సరములు ఈమెకు డయాలసిస్, కాలు విరిగిపోవడంతో కాలు ఆపరేషన్ చేయాలి, చేతి మీద వేడి నీళ్లు పడడంతో చేయి కాలిపోయింది. ఇప్పుడు మంచానికి పరిమితమైన ఈమెకు నాలుగు నెలలు మెడిసిన్ కు సహాయం చేయమని జై భీమ్ యువసేన ఫౌండేషన్‌కు తెలియజేయడంతో మార్చి నెల సాయం కింద 23 వేల రూపాయలు అందించడం జరిగింది. జై భీమ్ యువసేన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడు తూ. సామాజిక సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేస్తున్న సభ్యులందరూ కూడా, సామాన్యమైన ప్రజలే, రైతులు, గృహిణులు, యూత్. ఈ విధంగా సహకరించడం చాలా అభినందనీయమన్నారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ లినీతులు చెప్పే లక్ష నాలుకల కంటే సాయం చేసే ఒక చేయి చాలా గొప్పది అని నిరూపిస్తున్న పౌండేషన్ సభ్యులందరూ చిరు ఉద్యోగులే, కష్టజీవులే తన తోటి వారి బాధను చూసి చలించిపోయే మంచి మనసులు ఉన్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. సభ్యులందరినీ అభినందించారు మేడపాడు కె ఎల్ ఏ పెయింట్స్ షాప్ ప్రొప్రైటర్ కిషోర్,ఆటో డ్రైవర్ పెదపాటి ప్రవీణ్ సన్ని సౌండ్స్ ప్రొప్రైటర్ ఏలూరి సన్నీ బాబు మొదలైనవారి పాల్గొన్నారు.

### జిల్లాలో వంట గ్యాసు సిలిండర్ల కొరత లేదు,

## ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు.

-జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నుండి బుధవారం జిల్లాలో గ్యాసు సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా గృహ అవసరాలకు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు వినియోగించే వంట గ్యాసు సిలిండర్ల కొరత ఏమాత్రం లేదని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలో గ్యాసు సిలిండర్ల సరఫరా మరియు డిమాండు మధ్య సమతుల్యత సక్రమంగా ఉందని, గృహ వినియోగ దారులకు డొమెస్టిక్ గ్యాసు సిలిండర్ల పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా యధావిధిగా కొనసాగుతోందని తెలిపారు. గ్యాసు ఏజెన్సీలు వద్ద తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన గ్యాసు సిలిండర్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగడం లేదని అన్నారు. విద్యార్ధులకు భోజన సదుపాయంలో ఇబ్బంది రాకుండా గ్యాసు సరఫరాను పౌరసరఫరాలు శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు అవసరాలకు మరియు డిమాండుకు తగినట్లుగానే ఆయిల్ కంపెనీలు నుండి గ్యాసు సరఫరా క్రమం తప్పకుండా జరుగుతోందని అన్నారు. జిల్లాలో గ్యాసు కొరత ఉందంటూ వచ్చే ఎలాంటి వదంతులను, అపోహలను ప్రజలు నమ్మవద్దని, అనవసరంగా భయాందోళనలకు గురై వంట గ్యాస్ చేయవద్దన్నారు. గ్యాసు బుకింగు లేదా డెలివరీకి సంబంధించి వినియోగ దారులకు లేదా వసతి గృహాలు నిర్వాహకులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వెంటనే సంబంధిత మండల తహాశీల్దారు లేదా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు దృష్టికి తీసుకురావాలని జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటిపన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

-ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



రావులపాలెం మండలంలోని ఉబలంక, రావులపాలెం, వెదిరేశ్వరం, దేవరాపల్లి, ఈతకోట, పొడగట్లపల్లి గ్రామాలను ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం బుధవారం సందర్శించి ఇంటిపన్ను వసూళ్ల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాలలో పన్నుల వసూళ్ల పురోగతిని పరిశీలించిన ఆయన, ఇంటిపన్నుతో పాటు టాక్సెస్, నాన్-టాక్సెస్ పన్నులను ఈ నెలాఖరులోగా 100 శాతం వసూలు చేయాలని సంబంధిత కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

### స్త్రీలలో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన

# హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



మహిళల ఆరోగ్యం, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ హెచ్.పి.వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతులు మరియు మహిళలను ముందస్తుగా ఈ ప్రమాదకర వ్యాధి నుండి రక్షించవచ్చని ఆయన తెలిపారు.బుధవారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన మహిళలు మరియు విద్యార్థినులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది మొదటి విడతలో నిర్దేశించిన పలువురు మహిళలు మరియు విద్యార్థినులకు హెచ్.పి.వి టీకాలను అందజేశారు. టీకా తీసుకున్న తర్వాత మహిళలు ఆరోగ్యంగా ఉండేలా వైద్యులు అవసరమైన సూచనలు కూడా ఇచ్చారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగంలో అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని, ముఖ్యంగా యువతులు ఈ హెచ్.పి.వి టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది గ్రామాలలోకి వెళ్లి మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మందికి ఈ టీకా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సురేష్, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము,కూటమి నాయకులు కోల మధు, చిర్రి శ్రీనివాస్, తమ్మన సాంబశివ రావు, నాలి శ్రీనివాస్, గూడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్, కక్కిరాల మురళి, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వం మార్చి 17 వరకు పొడిగించారు

- జనసేన సభ్యత్వాలను పెంచడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయవచ్చు
- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి - రెడ్డి అప్పల నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వం ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు కేంద్ర కార్యాలయం అధికారికంగా విడుదల చేసినట్లు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళలు పార్టీ పొడిగించిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పదో తారీకుతో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిసినప్పటికీ క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ నాయకుల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. పొడిగించిన ఈ సమయాన్ని ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి ఒక్క జనసైనికుడు వినియోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించి, పార్టీ ఉద్యమ సభ్యత్వాలను పెంచే దిశగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.. నియోజకవర్గంలో జనసేన సభ్యత్వాలను పెంచడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన తెలిపారు.

## గోదావరి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించిన బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఏలూరు నగర ప్రజలకు త్రాగునీటిని అందించే దెందులూరు సమీపంలో ఉన్న గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను బుధవారం ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు.ముఖ్యంగా అక్కడ నిర్మాణంలో ఉన్న పంప్ హౌస్ షెడ్ పనులు, మోటర్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను పరిశీలించి, నగరానికి సరఫరా అవుతున్న త్రాగునీటి పరిస్థితులపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నగర ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,నగరానికి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.నిర్మాణ పనులు పూర్తయ్యాక నీటి సరఫరా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని వివరించారు. నగర ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జనసేన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త పైదా గోపాలకృష్ణ అకాల మరణం చెందడం పట్ల పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంకన్నగూడెం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపాలకృష్ణ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను మరియు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గోపాలకృష్ణ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి కార్యకర్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో 13 నుండి జాతీయ స్థాయి నాటికల పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



కళలకు నిలయం, సాంఘిక నాటక రంగానికి పుట్టినిల్లు అయిన పాలకొల్లులో గత 75 సంవత్సరాలుగా మరుగున పడుతున్న రంగస్థల కళలకు ప్రాణవాయువునిచ్చి ,తెలుగు నాటకాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాయి పాలకొల్లులోని నాటక కళాపరిషత్ లు. మహాత్మ మైత్రిమండలి, మైత్రి మండలి, సంగీత నాటక అకాడమీ, నటీనట సంక్షేమ సమాఖ్య, దాసరి కల్చరల్ యూనిట్, లలిత కళాంజలి నాటక అకాడమీ వంటి సంస్థలు నాటక పోటీలు నిర్వహిస్తూ తెలుగు నాటకాన్ని ప్రోత్సహిస్తూ వచ్చాయి.అదే స్ఫూర్తితో పాలకొల్లు కళా పరిషత్ 2008లో ప్రారంభించబడి గత 17 సంవత్సరాలుగా నాటక పోటీలు దిగ్విజయంగా నిర్వహిస్తూ వస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 13, 14, 15 తేదీలలో జాతీయస్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా పాలకొల్లులో కళావేదిక లేకపోవడంతో స్థానిక అద్దేపల్లి వారి సత్రం ఖాళీ స్థలంలో ఐదు సంవత్సరాలు నాటిక పోటీలు నిర్వహించడం జరిగింది. అక్కడ సత్రం వారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడంతో గత సంవత్సరం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్లోని అడబాల థియేటర్ వెనుక ఖాళీ స్థలంలో వ్యయ ప్రయాసలతో ప్రత్యేక కళావేదిక నిర్మించి నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు కే.వి.కృష్ణవర్మ తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిర్మల రామా నాయుడు సహకారంతో,దాతలు సహకారంతో, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు ప్రోత్సాహంతో, అల్లు అరవింద్ కుటుంబ సభ్యులు సహకారంతో నాటికల పోటీలు నిర్వహిస్తున్నామని కృష్ణ వర్మ తెలిపారు. నాటిక పోటీలకు ముఖ్య అతిథులుగా మొదటి రోజు రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ గుడాల గోపి, గుణ్ణం నాగబాబు, మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకటసత్యనారాయణ, డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి, బంగారు ఉషారాణి, నాటిక పోటీలు బహుమతి ప్రధానోత్సవం రోజు ఈనెల 15వ తేదీన రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ప్రముఖ సినీ నిర్మాత, పాలకొల్లు ముద్దుబిడ్డ బన్నీ వాసు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ నాటిక పోటీలలో ఈనెల 13వ తేదీ మొదటి రోజు అరవింద్ ఆర్ట్స్ తాడేపల్లి వారి దేవుణ్ణి చూసా, ఉషోదయ కళా నికేతన్ కట్రపాడు వారి మంచి మనసులు నాటికలు ప్రదర్శింపబడతాయి, ఈనెల 14వ తేదీన సాంస్కృతిక సమితి విజయవాడ వారి మమ్మల్ని బ్రతకనివ్వండి, చైతన్య కళాభారతి కరీంనగర్ వారి ఖరీదైన జైళ్ళు, మల్లీశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ వారి నువ్వో సగం నేనో సగం నాటికలు ప్రదర్శింప బడతాయి.

15వ తేదీ ముగింపు రోజు అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సహాన, గోవాడ ఆర్ క్రియేషన్స్ హైదరాబాదు వారి అమ్మ చెక్కిన బొమ్మ, హర్ష క్రియేషన్స్ ,విజయవాడ వారి భువి కోరని భ్రమణం నాటికలు ప్రదర్శంపబడతాయి. ఈ నాటిక పోటీలు విజయవంతం కావడానికి కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ ,గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ఉపాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ఎన్ వర్మ ,విటాకుల రమణ, ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ ,కార్యదర్శి జక్కంపూడి కుమార్ ,కోశాధికారి కొనిజేటి గుప్తా ,కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, కొల్లికొండ ప్రసాద్, దాసరి నాని, రెడ్డి వాసు, సోమంచి శ్రీనివాస్ శాస్త్రి ,నడపన శ్రీనివాస్,అంగర వీరభద్ర కుమార్, జి.ఎస్.ఎన్. రవి విశేషంగా కృషి చేస్తున్నారు.

## కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం తెలిపిన బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సంతాపం తెలిపారు. ఐదుసార్లు ఎంపీగా పనిచేసిన కావూరి సాంబశివరావు రెండుసార్లు ఏలూరు ఎంపీగా విజయం సాధించి కేంద్ర మంత్రిగా కూడా పనిచేసి విశేష సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు.ఆయన మృతి తనకు దిగ్భ్రాంతి కలిగించిందని టిడిపి అధ్యక్షులు బడేటి చంటి ఒక ప్రకటనలో పేర్కొంటూ కావూరి సాంబశివరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కోకో గింజల ధరపై ఏలూరులో రైతుల ధర్నా




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కోకో గింజల ధర తగ్గింపును నిరసిస్తూ కోకో రైతులు బుధవారం ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతులు కోకో కాయలతో నిరసన తెలిపారు.అనంతరం కలెక్టరేట్ నుండి జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కోకో గింజలకు ఆయిల్ పామ్ మాదిరిగా ప్రైస్ పాలసీ, ప్రైస్ ఫార్ములా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజల దిగుమతులను నిలిపివేయాలని కోరారు. రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలు తగ్గిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. కిలో కోకో గింజలకు కనీసం రూ.500 ధర కల్పించాలని కోరారు.అనంతరం జాయింట్ కలెక్టర్‌కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో డాబాపై నుంచి పడి యువకునికి తీవ్ర గాయాలు.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

నిద్రమత్తులో దాబా పైనుంచి పడటంతో ఒక యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. మండలంలోని మోతుగూడెంలో కెచ్చేల విశ్వనాథరెడ్డి(29) మంగళవారం రాత్రి గ్రామంలోని తన పెదనాన్న డాబాపై నిద్రించాడు. ఈ క్రమంలో తెల్లవారుజామున మూత్ర విసర్జనకు నిద్ర నుండి లేచిన విశ్వనాథరెడ్డి నిద్రమత్తులో డాబా పైనుంచి కిందకు పడిపోవడంతో తలకు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన విశ్వనాథరెడ్డిని కుటుంబ సభ్యులు వైద్య సహాయం కోసం బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు విశ్వనాథరెడ్డికి వైద్య చికిత్స అందిస్తున్నారు.

# గ్రామాల్లో చురుగ్గా హెచ్. పి. వి. వాక్సినేషన్

డి.ఐ.ఒ.,బి.వి.వి. సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గర్భాశయ క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన నేటి యువతరం బాలికలు పడకుండా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్.పి.వి) వ్యాక్సినేషన్ కార్యక్రమాలు చురుగ్గా సాగుతు న్నాయని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బి .వి. వి సత్య నారా యణ తెలిపారు. బుధవారం బండారు లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కుడిపూడి భాగ్యలక్ష్మి గ్రామ సర్పంచ్ పెనుమాల సునీతలు ప్రారంభించారు.ఈ సందర్భంగా డి. ఐ.ఓ.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం 14 ఏళ్లు వయసున్న బాలికలకు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ సోకకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం (పి.హెచ్.సి) ప్రధాన వైద్యులు డాక్టర్ గౌతమి డాక్టర్ అమృతలు ఆధ్వర్యంలో చేపట్టారన్నారు. హెచ్.పి.వి వ్యాక్సిన్ ఖర్చుతో కూడుకున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఉచితంగా అందిస్తున్నాయన్నారు. గర్భాశయ క్యాన్సర్ సోకుండా హెచ్. పి.వి. వ్యాక్సిన్ను ఏపీ వైద్య శాఖ ప్రారంభించినట్లు చెప్పారు. హెచ్.పి.వి వ్యాక్సినేషన్ చేయించు కోవడం ద్వారా హెచ్.పి.వి వైరస్ వ్యాప్తి చెందదని చెప్పారు. మూడు నెలల పాటు ఈ వాక్సినేషన్ కార్యక్రమం అందుబాటులో ఉంటుం దన్నారు.బాలికల ఆరోగ్య రక్షణకు కీలక ముందడుగు అన్నారు. ఉచిత హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమన్నారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నుండి బాలికలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఉచిత హెచ్పివి వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి ప్రసంగిస్తూ హెచ్. పి. వి. వ్యాక్సినేషన్ ముఖ్య ఉద్దేశం బాలికల్లో భవిష్యత్తులో వచ్చే ప్రమాదకరమైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను ముందుగానే నివారించి, విముక్తి పొందేందుకు హ్యూమన్ పప్పిలోమా వైరస్ వ్యాక్సిన్ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 14 సంవత్సరాలు పైబడి 15 సంవత్సరాలలోపు వయసు గలిగిన బాలికలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. డాక్టర్ గౌతమి ప్రసంగిస్తూ, గత కొద్ది రోజులుగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి, ఈ ప్రాంతంలో ఉన్న టార్గెట్ బాలికలను గుర్తించారన్నారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం వచ్చే మూడు నెలల పాటు కొనసాగుతుందని, ఈ సమయంలో గుర్తించిన బాలికలందరికీ పూర్తిగా ఉచితంగా వ్యాక్సిన్ అందించబడుతుందని వైద్యులు తెలిపారు, డాక్టర్ అమృత మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ అనేది మహిళల్లో ఎక్కువగా కనిపించే ఒక ప్రమాదకరమైన వ్యాధని చెప్పారు. అయితే ముంద స్తు జాగ్రత్తలు తీసు కుంటే ఈ వ్యాధిని చాలా వరకు నివారించ వచ్చని తెలిపారు, ప్రత్యేకంగా చిన్న వయసు లోనే హెచ్పివి వ్యాక్సిన్ తీసుకుంటే భవిష్యత్తు లో ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీ యంగా తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జానకి లక్ష్మి మాధవి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విభజన గాయం ఇంకా మానలేదు

కాంగ్రెస్‌పై తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి విమర్శలు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన విధానం ఇప్పటికీ ప్రతి ఆంధ్రుడి మనసులో గాయంగా మిగిలి ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. పుష్కర కాలం సమీపిస్తున్న ఈ సమయంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని మరువలేమని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి అడ్డగోలుగా ఆంధ్రప్రదేశ్‌ను విడదీసిందని ఆయన విమర్శించారు. ఆ సమయంలో పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని చెప్పారు. స్పీకర్‌పై అవిశ్వాసం వంటి సందర్భాల్లో ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర విభజన సమయంలో మాత్రం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందని ముత్యాల బాబ్జి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ విభజన విధానం అన్యాయంగా జరిగిందని, ఆ రోజున పార్లమెంట్‌లో జరిగిన ఘటనలు దేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సినవని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులకు జరిగిన అవమానం, పెప్పర్ స్ప్రే ఘటన వంటి సంఘటనలు ఇప్పటికీ ఆంధ్రుల మనసుల్లో బాధను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే తలుపులు మూసుకుని నిర్ణయాలు తీసుకోవడం కాదని, అందరి అభిప్రాయాలను గౌరవించడం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఈ మౌలిక సూత్రాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బలిపశువుగా మార్చిన కాంగ్రెస్ పార్టీని చరిత్ర క్షమించదని, ముఖ్యంగా అప్పటి నాయకత్వాన్ని భవిష్యత్ తరాలు ప్రశ్నిస్తూనే ఉంటాయని ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఎవరికి వ్యతిరేకత లేదని, కానీ ఆంధ్రప్రదేశ్‌ను అన్యాయంగా విభజించిన తీరుపై మాత్రం ప్రతి ఆంధ్రుడు ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో జరిగిన పరిణామాలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో చెరిగిపోని మచ్చగా నిలిచిపోతాయని ముత్యాల బాబ్జి తెలిపారు.

# కిశోర బాలికలందరూ హెచ్పీవీ వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ ను వినియోగించుకోవాలి

- మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది.
- ఊబలంక పిహెచ్సీ వద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మహిళల సంరక్షణ కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఊబలంక పిహెచ్సి పరిధిలో కిషోర బాలికల కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పీహెచ్సీ పరిసరాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న క్యాన్సర్ వంటి మహమ్మారులను ఎదుర్కోవడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా 14 సం.ల వయస్సు నుంచి 15 సం.ల వయస్సు ఉన్న కిశోర బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం ద్వారా వారు గర్భాశయ క్యాన్సర్ తోపాటు అనేక క్యాన్సర్ లకు గురి కాకుండా ఉండాలనే ఆలోచనతో బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కొనియాడారు. కిశోర బాలికలు అందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించడం గొప్ప విషయమన్నారు. బయట మార్కెట్లో ఈ వ్యాక్సిన్ ఖరీదు రూ.4వేల వరకూ ఉంటుందని, మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం మొదలుపెట్టిన ఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషించే మహిళల ఆరోగ్యాన్ని కాపాడడం ప్రధానమైన అంశంగా భావించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనే మహమ్మారిని రూపుమాపాలనే లక్ష్యంతో హెచ్పివి ఇంజక్షన్లు స్పెషల్ డ్రైవ్ ద్వారా అందిస్తున్నారన్నారు. ఊబలంక పీహెచ్సీ పరిధిలోనే 350 మందిని గుర్తించి వ్యాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. మహిళలంతా కూడా మరీ ముఖ్యంగా 14 నుంచి 15 వయసు ఉన్న కిశోర బాలికలు తప్పకుండా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.

# తిరుమల తరువాత మరో తిరుమల తరహాలో వాడపల్లి అభివృద్ధి

- భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి.
- రూ.1.35 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



తిరుమల తరువాత మరో తిరుమల తరహాలో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు తగినట్లుగా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. బుధవారం ఆయన ఆలయం వద్ద జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.1.25 కోట్లతో నిర్మించనున్న స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్లు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఆలయంలో రూ.10లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ను ప్రారంభించారు. కరూర్ వైశ్యా బ్యాంకు వారు దేవాలయానికి అందించిన దర్శనం, లడ్డూ టిక్కెట్లను జారీ చేసే టిక్కెట్ మిషన్ ను ప్రారంభించారు. పుష్కర ఘాట్ ను, కోనేరు అభివృద్ధి పనులతో పాటు, వకుళమాత అన్నదాన భవన నిర్మాణ పనులను, ఆలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన గడువు లోపుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శనివారాలు, ఏడు ప్రదక్షిణలు ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ లక్షలాదిగా తరలి వస్తున్న భక్తులకు తగినట్లుగా సౌకర్యాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్యూలైన్లు పెంచడానికి క్యూలైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పార్కింగ్ కేంద్రానికి వెళ్ళడానికి రూ.50లక్షల ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో రహదారి నిర్మాణం జరిగిందని తెలిపారు. దానికి కొనసాగింపుగా పార్కింగ్ ఏరియా నుంచి ఏటిగట్టు వరకూ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిపారు. వకుళమాత అన్నదాన భవనం త్వరలోనే పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కోనేరు పనులు, రథం షెడ్డు పనులు పూర్తవుతున్నాయని అన్నారు. 8 ఎకరాలు పార్కింగ్ స్థలం శాండ్ ఫిల్లింగ్ పూర్తయిందని, త్వరలోనే గ్రావెల్ ఫిల్లింగ్ చేయనున్నట్లు తెలిపారు. రూ.12 కోట్లతో శ్రీనివాసం పేరుతో 54 రూములు, 4 డార్మెటరీలు నిర్మాణానికి త్వరలో దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరొక డార్మెటరీ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. టూరిజం శాఖ సహకారంతో 18 టెన్షల్ షెల్టర్స్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రసాద్ స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. శ్రీనివాసం 2 కోసం టిటిడి ని సంప్రదిస్తున్నామని తెలిపారు. లక్ష లీటర్ల వాటర్ ట్యాంకు కోసం హెటిరో సంస్థలు విరాళం అందించడం జరిగిందని, ఆ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని, 2 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకు కూడా నిర్మిస్తామని తెలిపారు. రహదారి వెడల్పు, నిర్మాణాల కోసం టెండర్లు పిలిచామని తెలిపారు. దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్, సభ్యులు, అధికారులు అందరికీ స్వామివారి సేవ చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా భావించి పనులు చేస్తున్నామని తెలిపారు.

## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

-5 నెలల 3 రోజుల్లో రూ.13.98 లక్షల ఆదాయం.



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ జగన్మోహిని కేశవ ఌ గోపాల స్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గ్రేడ్– కార్యనిర్వహణాధికారి బి. నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్వామి వారి సేవకులు, సేవా సమితి సభ్యులు, భక్తులు సమక్షంలో లెక్కింపు చేపట్టారు. గత 5 నెలల 3 రోజుల కాలానికి గాను ప్రధాన హుండీల ద్వారా రూ. 9,52,522, అన్నదాన హుండీల ద్వారా రూ. 4,45,990 లభించగా, మొత్తం రూ. 13,98,512 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన విరాళాలతో దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలు, నిత్య అన్నదాన సేవలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

## ఆడ పిల్లల విద్యను అందరూ ప్రోత్సహించాలి

-వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఆడపిల్లల విద్య సమాజ ప్రగతికి, కుటుంబ శ్రేయస్సుకు అత్యంత కీలకం కాబట్టి ఆడ పిల్లల విద్యను ప్రభుత్వంతో పాటు అందరూ ప్రోత్సహించాలని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. బుధవారం సాయంత్రం వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున పట్టణంలోని బి వి ఆర్ యం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 139 మంది పదవతరగతి విద్యార్థినులకు 7 వేల రూపాయల విలువైన పరీక్షా ఉపకరణాలను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.ప్రభాకర శాస్త్రి అధ్యక్షత వహించగా క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్ పరీక్షల సమయంలో విద్యార్థినులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి మహిళను కుటుంబ సభ్యులకి అప్పజెప్పిన పెదపాడు ఎస్సై





ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

పెదపాడు పోలీసుల మానవీయత. దారి తప్పిన మహిళను క్షేమంగా కుటుంబానికి అప్పగించిన పెదపాడు ఎస్.ఐ ఆర్. శ్రీను శాంతిభద్రతల పరి రక్షణతో పాటు సామాజిక బాధ్యత లోనూ తాము ముందుంటామని పెదపాడు పోలీసులు మరోసారి నిరూపించారు.మతిస్థిమితం లేక దారి తప్పి తిరుగు తున్న ఒక మహిళను గుర్తించి, చాకచక్యంగా ఆమె వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు అప్పగించిన పెదపాడు ఎస్ఐ ఆర్.శ్రీను.తణుకు పట్టణానికి చెందిన ఈదర రత్న కుమారి 50 అనే మహిళ మతిస్థిమితం సరిగా లేకపోవడంతో దారి తప్పి ఏలూరు జిల్లా కలపర్రు టోల్ గేట్ సమీపంలో ఒంటరిగా తిరుగుతున్నారు. గమ నించిన స్థానికులు పెదపాడు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే పెదపాడు ఎస్.ఐ ఆర్. శ్రీను తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు.ఆందోళనలో ఉన్న రత్నకుమారికి ధైర్యం చెప్పి, ఆప్యా యంగా వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఆమె ఇచ్చిన అరకొర సమాచారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఆమె తణుకు నివాసి అని గుర్తించారు. వెంటనే ఆమె కుమార్తె మరియు అల్లుడికి సమాచారం అందించారు.పోలీసుల సమాచారంతో పెదపాడు స్టేషన్ కు చేరుకున్న రత్నకుమారి కుటుంబ సభ్యులు, ఆమెను చూడగానే భావో ద్వేగానికి లోనయ్యారు. ఎక్కడో తణుకులో తప్పిపోయిన తమ మనిషిని, సుదూరంగా ఉన్న కలపర్రు వద్ద గుర్తించి, ఎటువంటి అపాయం కలగకుండా కాపాడిన ఎస్.ఐ ఆర్.శీను, సిబ్బందికి వారు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఏపీఎన్జీవో సంఘం


ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



కేంద్ర మాజీ మంత్రి,ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతి పట్ల విచారం వ్యక్తం వ్యక్తం చేసిన ఏపీ ఎన్జీజివో సంఘం.2004 నుండి 2014 వరకు ఏలూరు ఎంపీగా కేంద్ర మంత్రి గా పనిచేసిన కాలం లో ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రాంతాల అభివృద్ధి ని ఆకాంక్షించి చిత్తశుద్ధితో పనిచేశారని... ఉద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించేవారని సుమారు 5 సార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఆయన చేసిన సేవలు మరువలేనివని,వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని.ఈ విపత్కర సమయంలో వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్.. కార్యదర్శి నెరుసు రామారావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ హరనాధ్ ఒక ప్రకటనలోతెలిపారు.

# పురుగుమందు కలిపిన కూల్ డ్రింక్ తాగి చిన్నారి మృతి

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.



ప్రమాదవశాత్తు పురుగుమందు కలిపిన కూల్ డ్రింక్ తాగి, ఒక చిన్నారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని అంతర్వేదిగూడెంలో పూనెం నాగేంద్ర తన భార్య కుమారితో గొడవలు పడుతున్నాడు. భర్త నాగేంద్రను బెదిరించడానికి కుమారి పొలం నుండి పురుగుమందును తీసుకువచ్చి స్ప్రైట్ కూల్ డ్రింక్ లో కలిపి ఇంటి బయట కంచెలో ఉంచింది. ఈ విషయం తెలియని నాగేంద్ర, కుమారిల కుమార్తె రితిక శ్రీ (5) మంగళవారం సాయంత్రం కంచి లో ఉన్న కూల్ డ్రింక్ బాటిల్ ని తీసుకుని తాగింది. పురుగు మందు కలిపిన కూల్ డ్రింక్ తాగిన రితిక శ్రీ ఏడవడంతో తండ్రి గమనించి, విషయాన్ని తెలుసుకుని రితికశ్రీ ను వెంటనే అంతర్వేది గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు రితిక శ్రీ కి ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం బుట్టాయిగూడెం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రితిక శ్రీ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, రంగంలోకి దిగిన పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా



గురువారం 12 మార్చి 2025

## కేజీబీవీ పాఠశాలలో 7, 8, 9 తరగతులలో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోండి.

### కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం. మాధవి.

ప్రజాభూమి, పుట్లూరు.

కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో 2026 27 సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతిలో మిగులుగా ఉన్న 40 సీట్లకు, 7 8 9 తరగతిలలో మిగులుగా ఉన్న సీట్ల భర్తీ కొరకు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి లో ఖాళీగా ఉన్న 40 సీట్ల కొరకు దరఖాస్తు చేసుకోవలసినదిగా కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ ఎం మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు వెబ్సైట్ అందుబాటులో ఉంటుందని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే పరిగణలోకి తీసుకోబడుతుందని ఎంపికైన విద్యార్థుల జాబితాను ఏప్రిల్ 13న విడుదల చేయడం జరుగుతుందన్నారు. కావున పుట్లూరు మండలం లో ఉన్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డులు, విద్యార్థి ఫోటో, విద్యార్థి యొక్క స్టడీ వివరాలు అవసరమని ఆమె తెలిపారు.

## రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ కు ఢిల్లీ లో ఘన స్వాగతం పలికిన: పార్లమెంట్ సభ్యులు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ఢిల్లీ పర్యటనకై విచ్చేసిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కి బుధవారం ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులు ఘన స్వాగతం పలకడం జరిగిందన్నారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ విద్యా శాఖ



మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసంగా పాలన జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తదుపరి ఎన్నో ప్రాజక్టులకు శంకుస్థాపనలు చేస్తూ అభివృద్ధి అనేది పురోగమ దిశగా వెళుతున్నదన్నారు. 20 లక్షల ఉద్యోగ అవకాశలు కల్పిస్తామనే మాట ఇచ్చినప్పటికీ 50 లక్షల ఉద్యోగ అవకాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. గత 20 మాసాల్లో 6.3 లక్షల ఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు గడువు పెంపు

### -: చిలకం మధుసూదన్ రెడ్డి

**-15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం కలిసి పని చేస్తుంది.**

**-సభ్యత్వం పొందిన వారికి రోడ్డు ప్రమాదం జరిగితే రూ.5 లక్షల బీమా సౌకర్యం ఉంది..**



ప్రజా భూమి, ధర్మవరం

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ధర్మవరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వారం రోజులు గడువు పెంచామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో నిర్వహించి ఒక వేడుకలా ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ రాయలసీమలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల సభ్యత్వాలు నమోదు చేయడానికి లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 40 లక్షల నుండి 50 లక్షల వరకు సభ్యత్వాలు నమోదు అయ్యే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సభ్యత్వం పొందిన వారికి రోడ్డు ప్రమాదం జరిగితే రూ.5 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని ఆయన వివరించారు. కొత్తగా చేరాలనుకునే వారు స్థానిక వాలంటీర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వాన్ని అదంపాతాళానికి తొక్కేశారన్నారు. కేవలం వైసీపీకి 11 సీట్లకు మాత్రమే పరిమిత అయ్యారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇలాగే మరొక 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం కలిసి పని చేస్తుందన్నారు.

## నేటి నుండి శనగల గూడూరు నందు శనగలు కొనుగోలు. పుట్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవర్ధన రాజు.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల రైతులందరికి తెలియజేయడం ఏమనగా పుట్లూరు మండలంలోని శనగల గూడూరు గ్రామం నందు గురువారం నుండి శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని పుట్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవర్ధన రాజు ఒక ప్రకటనలో తెలిపారు. శనగల గూడూరు లో నీపాత ఆర్ బి కే ప్రక్కన ఉన్న సొసైటీ గోదాము దగ్గర శనగలు కొనుగోలు చేయడం జరుగుతుంది కావున రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సహకరించవలసినదిగా ఆయన కోరడమైనది.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల పరిధిలోని తూముకుంట చెక్ పోస్ట్ వద్ద జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మహేష్ తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించి వివరాలను డీఎస్పీ తెలియజేస్తూ హిందూపురం మండలం గొళ్ళాపురం గ్రామానికి చెందిన దళిత యువకుడు పి.ప్రసన్న కుమార్ హత్య కేసులో నిందితుడు పావునా మాలిక్ అలియాస్ బోణిని అరెస్టు చేసినట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సిఐ చంద్ర అంజినేయులు, సబ్ డివిజన్ క్రైమ్ సిబ్బంది ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముద్దాయి అయిన పాపున మాలిక్ అలియాస్ బోణీ ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసుల ఉందని ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించినట్లు డిఎస్పీ చెప్పారు. తప్పు చేసిన నిందితులు చట్టం నుండి తప్పించుకోలేరని, ఎక్కడ ఉన్న ఖచ్చితంగా చట్టం ముందు నిలబెడతామని డిఎస్పీ వివరించారు.

## భూ వివాదాలు లేకుంటే 70 శాతం సమస్యలు తీరినట్టే: సిఎం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము



ఈనెల 11,12 వ తేదీలలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుచున్న 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో మొదటి రోజు బుధవారం అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తాం. జూన్ నెలలో మరికొన్ని ఇళ్లను లబ్దిదారులకు ఇస్తాం. ఇల్లు, ఇంటి జాగా కూడా మూడేళ్లలో ఇవ్వాల్సి ఉంది. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు అమలు చేయబోతున్నాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారు. తొలిసారి ట్రూ డౌన్ చేశాం. రూ.4,600 కోట్ల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తాం. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నాం. సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్థంగా అమలు చేయాలి. వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకుందాం. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశం. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయి. ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ 90 రోజుల పాటు నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలి. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలు భారం తగ్గుతుంది. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తాం. 30 ఏళ్ల క్రితం నేనే శంకుస్థాపన చేశాను. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలి. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయి. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలి. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలి. దీనిపై పోర్టల్ తయారు చేసి ఆన్ లైన్ లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలి. క్షేత్ర స్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లే ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం పని చేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. సంజీవని ప్రాజెక్టును సమర్థంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు స్క్రీనింగ్ లో తేలింది. ప్రతీ ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలి. గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయాం. శాశ్వత పరిష్కారంగా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండాల్సింది. జేజేఎం కింద కేవలం రూ. 2 వేల కోట్ల నిధులను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలని కేంద్రాన్ని కోరాం. పాత స్కీంను రూ. 28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకూ పొడిగించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు ఇచ్చేలా కనెక్టు చేయాలి. పైప్ లైను వేయడం కోసం రోడ్లను తవ్వేసి మళ్లీ సరి చేయకుండా వదిలేస్తున్నారు. ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే. మేజిక్ డ్రెయిన్లను కూడా వేగంగా చేయండి. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు కూడా అమల్లోకి వస్తున్నాయి. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ మార్చి 15కు ప్రారంభం అవుతుంది. కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలి. అమరావతి ప్రాంతంలో ఇరువైపులా చెట్లు, పూలతో రోడ్లు అత్యంత రమణీయంగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలు కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో కేపీఐలు మెరుగు పడాలి. రూ.20 లక్షల కోట్లకు స్థూల ఉత్పత్తి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 15.1 శాతం మేర వృద్ధిరేటు లక్ష్యాన్ని కూడా సాధించేలా చర్యలు చేపడుతున్నాం. మన యువతకు నైపుణ్యాభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఏఐ, క్వాంటం లాంటి సాంకేతికతలోనూ మన యువతకు నైపుణ్యాలు పెరగాలి. జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇంఛార్జి మంత్రులు, కార్యదర్శులు ఈ లక్ష్యాలపై దృష్టి సారించాలి."అని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టిడిపి అనుబంధ కమిటీల నియామకం

**-తెలుగు యువత అధ్యక్షులుగా మంజునాథ్ -తెలుగు మహిళగా విజయలక్ష్మి, బిసి, మైనార్టీ విభాగాలకు వేమ నారాయణ, నయాజ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలను నియమించినట్లు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా పూలకుంటకు చెందిన ఎన్.మంజునాథ్, కార్యదర్శిగా పట్టణంలోని 34 వ వార్డుకు చెందిన అమీన్ నియమితులయ్యారు. అదే విధంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా పట్టణంలోని బోయపేటకు చెందిన విజయలక్ష్మి, కార్యదర్శిగా అరుణమ్మ నియమితులు కాగా టిడిపి బీసీ విభాగం చిలమత్తూరు మండలం మొరసలపల్లికి చెందిన వేమనారాయణ, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా చిలమత్తూరు మండలం కోడూరు కు చెందిన ఉరుము నంజుండ, మైనారిటీ విభాగం అధ్యక్షులుగా నయాజ్ ఖాన్, కార్యదర్శిగా జబీవుల్లా, తెలుగునాడు విద్యార్థి విభాగం అధ్యక్షులుగా చిలమత్తూరు మండలం కోడూరుకు చెందిన హరీష్, ఐటీడీపీ అధ్యక్షులుగా నజీర్ అహ్మద్ లను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని బొమ్మ చేయకుండా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఆయా పదవులకు తమను నియమించిన శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, ఇందుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముద్దిరెడ్డిపల్లిలో రహదారి పనుల పరిశీలన

### -నాణ్యతగా చేపట్టాలని ఆదేశాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో 36వ వార్డు ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలో జరుగుతున్న నూతన అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్లతో నూతన రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇక నుండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనుల ద్వారా పట్టణ రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్ భారతి, టీడీపీ నాయకులు హరీష్ కుమార్, ఉప్పర చంద్ర, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

### -బంగారు ఆభరణాల స్వాధీనం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో గత ఏడాది జూలై నెలలో జరిగిన దోపిడీ కేసులో ఇద్దరు అంతరాత్మ దొంగలను అరెస్టు చేసినట్లు హిందూపురం డి.ఎస్.పి.వీకే మహేష్ తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో డిఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు దోపిడీ కేసు పై ప్రత్యేక దర్యాప్తు సాగించడం జరిగిందన్నారు. హిందూపురం మండలం వెంకటాద్రి లే అవుట్ లో జరిగిన దోపడీ కేసుపై హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సిఐ చంద్ర అంజినేయులు, ఎస్సైలు మునిప్రతాప్, మునీర్ అహమ్మద్ సిబ్బందితో ప్రత్యేక బృందం దర్యాప్తు సాగించింది. ఇందులో భాగంగా ఆ బృందం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముద్దాయిలు పటాన్ హైదర్ అలీ, ఇమ్రాన్ అలీ ఖాన్ లను అరెస్టు చేసి వారిని ఐదు తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గత సంవత్సరం జూలై నెలలో ఇదే కేసులో ఇప్పటికే ఒక ముద్దాయిని అరెస్ట్ చేసి 5 తులాల బంగారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దోపిడీ కేసుకు సంబంధించి నిందితులందరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తప్పు చేసిన వారు ఎక్కడ ఉన్నా వదిలే ప్రసక్తే లేదని, అలాంటి వారిని తప్పకుండా చట్టం ముందు హాజరు పరుస్తామని తెలిపారు. కాగా నిందితులను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు బృందాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించి రివార్డులు ప్రకటించినట్లు డి.ఎస్.పి మహేష్ వివరించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, చంద్ర ఆంజనేయులు, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమానికి విద్యార్థులు దూరంగా ఉండాలి

### -హిందూపురం డిఎస్పీ వీకే మహేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజురోజుకు పెరిగిపోతున్న సామాజిక మాధ్యమ ఆకర్షణకు విద్యార్థులు దూరంగా ఉండాలని హిందూపురం డి.ఎస్.పి. వికే మహేష్ సూచించారు. బుధవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక మాధ్యమం అతిగా వినియోగించడం వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు సామాజిక మాధ్యమానికి దూరంగా ఉండటం వల్ల చక్కగా చదువుపై దృష్టి సారించవచ్చన్నారు. తద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక మాధ్యమంపై ఆకర్షితులైతే చదువు సన్నగిల్లడంతో పాటు అనేక సమస్యలు చోటు చేసుకుంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, మంచి నిర్ణయాలతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. పెద్దలను గౌరవిస్తూ ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలతో తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం సాగించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని డిఎస్పీ సూచించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో డీఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలకు 'ఆశ్'

### -దీక్షలు ముగిసే వరకు ప్రతిరోజూ పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు అచరించే వారి కోసం హిందూపురం పట్టణంలోని ధర్మపురం నూరాని మసీద్ వద్ద రంజాన్ మొదటి రోజు నుంచి అశ్ ను సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు, మసీదు ముతవల్లీ అల్ హాజ్ క్వాలిటీ నాసీర్ సాహెబ్ మాట్లాడుతూ, ఆశ్ అన్నది తమిళనాడుకు చెందిన వంటకం అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్షను అచరించడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. శరీరంలో ఉష్ణోగ్రతను తగ్గించడానికి అశ్ వంటకం చాలా ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి రోజు అశ్ ను సిద్దం చేసి ధర్మపురంతో పాటు పట్టణ వ్యాప్తంగా వందలాది మంది దీనిని తీసుకెళ్తున్నారు. నిర్వహణ కోసం కమిటీతో పాటు మసీదు యువజన కమిటీ వారు పూర్తిగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. వీరితో పాటు పట్టణ ప్రముఖులు సైతం సహకరించడం వల్ల ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. రంజాన్ మాసం పూర్తి అయ్యే వరకు ప్రతి రోజూ సాయంత్రం అశ్ ను సిద్ధం చేసి 5 గంటల నుండి పంపిణీ చేస్తామన్నారు. పట్టణ వాసులు అందరూ దీనిని సద్వినియో గం చేసుకోవాలన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు : కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు పెంచిన రూ.65 రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వమే భరించాలని, గతంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి మహిళాపై భారం పడకుండా ఆదుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని నారా లోకేష్ హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎందుకు ధరలు తగ్గించలేకపోతున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై 14.2 కేజీల సిలిండర్ల పై రూ.65, కమర్షియల్ సిలిండర్ పై రూ.115 పెంచడం దారుణం అన్నారు. ప్రస్తుతం యుద్ధం పరిస్థితుల్లో నేపథ్యంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. గృహ వినియోగదారులు మళ్లీ సిలిండర్ బుక్ చేయాలంటే 21 రోజులు వరకు బుకింగ్ లేకపోవడం దారుణం అని తెలిపారు. ప్రజల కష్టాలు చంద్రబాబుకు నిజంగా తెలిస్తే పెంచిన గ్యాస్ ధరలను ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజా క్షేత్రములో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదు అన్నారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గ్యాస్ సిలిండర్ ఎత్తుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరు నారాయణరెడ్డి, కౌన్సిలర్లు బోయ రమాదేవి, కత్తే ఆదిలక్ష్మి, వైసీపీ నాయకుడు కత్తే పెద్దన్న, వైసిపి మహిళ నాయకులు సబేహా, పద్మజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 12 మార్చి 2025


# వ్యవసాయ సంక్షోభం -- మాటల్లో అభివృద్ధి, పొలాల్లో రైతు ఆవేదన

ప్రజా భూమి తొండూరు :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తున్న రంగం. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి పేరుతో ఎన్నో పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో రైతులు మాత్రం పెరుగుతున్న సమస్యలతో పోరాడుతున్నారు. సాగు ఖర్చులు పెరగడం, వర్షపాతం అనిశ్చితి, మార్కెట్‌లో సరైన ధరలు లేకపోవడం వంటి అంశాలు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి.

పెరుగుతున్న ఖర్చులు -- తగ్గుతున్న లాభాలు: ప్రస్తుతం వ్యవసాయం చేయడం రైతులకు పెద్ద సవాలుగా మారింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, కార్మిక వ్యయాలు వంటి సాగు ఖర్చులు ప్రతి ఏడాది పెరుగుతున్నాయి. రైతులు పెట్టే పెట్టుబడి భారీగా పెరిగినా, పంట దిగుబడికి వచ్చే ఆదాయం మాత్రం అంతగా పెరగడం లేదు. దీంతో రైతులు అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చిన్న మరియు మధ్య తరహా రైతులకు ఇది మరింత భారంగా మారుతోంది.

వాతావరణ మార్పులు -- రైతుకు పెరుగుతున్న అనిశ్చితి: ఇటీవల కాలంలో వాతావరణ మార్పులు వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు కరువు పరిస్థితులు వస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో వరుసగా వర్షాభావం ఏర్పడి పంటలు ఎండిపోతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు పంటలను నాశనం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడం సాధారణమైంది.

మార్కెట్ వ్యవస్థలో లోపాలు : రైతు పండించిన పంటకు సరైన ధర లభించకపోవడం వ్యవసాయ సంక్షోభానికి ప్రధాన కారణాల్లో ఒకటి. ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధరలు చాలా సందర్భాల్లో రైతులకు అందడం లేదు. మధ్యవర్తుల ఆధిపత్యం కారణంగా రైతులు తమ పంటలను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోంది. మార్కెట్ యార్డుల్లో సరైన సదుపాయాలు లేకపోవడం, నిల్వ సదుపాయాల కొరత కూడా రైతుల సమస్యలను పెంచుతోంది.

అప్పుల భారంతో రైతు జీవితం : సాగు ఖర్చులు పెరగడం వల్ల రైతులు బ్యాంకులు లేదా ప్రైవేట్ అప్పులపై ఆధారపడుతున్నారు. పంటలు విఫలమైతే అప్పులు తీర్చడం కష్టమవుతోంది. దీనివల్ల రైతులు ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు అప్పుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

ప్రభుత్వ విధానాలపై విమర్శలు: వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, వాటి అమలు స్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అవసరమైన మార్కెట్ సదుపాయాలు, నీటి వనరుల అభివృద్ధి, సాంకేతిక సహాయం వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళికలు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. రైతుల సమస్యలను దీర్ఘకాలిక దృష్టితో పరిష్కరించే విధానాలు అవసరమనే అభిప్రాయం నిపుణులలో వ్యక్తమవుతోంది. వ్యవసాయం బలపడకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడదు. రైతు కష్టానికి సరైన విలువ లభించేలా వ్యవసాయ విధానాల్లో మార్పులు తీసుకురావాలి. సరైన మద్దతు ధరలు, సాగుకు తగిన సబ్సిడీలు, నీటి వనరుల అభివృద్ధి, మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత వంటి చర్యలు తీసుకుంటేనే వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడుతుంది. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి కూడా స్థిరంగా కొనసాగుతుంది.

# ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించండి నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం

## ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం

### ఇ.తంబళ్లపల్లె పాఠశాల వార్షికోత్సవంలో ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి, హెచ్ఎం జె.మెర్సీ మాలిని

ప్రజాభూమి పోరుమామిళ్ల :





పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన నాణ్యమైన విద్య లభించే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్చి,వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్)జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి,క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు జె.మెర్సీమాలిని పేర్కొన్నారు. బుధవారం ఎగువ తంబళ్లపల్లెలోని మండలపరిషత్ ఆదర్శప్రాథమికపాఠశాల యాభై ఒకటవ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.రవివిజయక్రీస్తుదారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రమణారెడ్డి,మెర్సీమాలిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అనేక రకాల మౌలిక సదుపాయాలతో పాటు,నాణ్యమైన పాఠ్యపుస్తకాలు,వర్క్ బుక్ లు,బ్యాగు,బూట్లు యూనిఫామ్, ఆటవస్తువులు, బోధనోపకరణాలు,గుడ్డు,చిక్కి, రాగిజావాలతోపాటు,రోజుకొక మెనూతో సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం,తల్లికి వందనం లాంటి ఎన్నో సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉంటారన్నారు.చదువుతోపాటు నైతిక విలువలు,క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవభావం,జీవితంలో మెలకువలు ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నేర్పుతారన్నారు.ఇన్ని విధాలుగా ప్రయోజనాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. గ్రామంలోని దాతలు విద్యావంతులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవివిజయక్రీస్తుదారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి,పార్వతి లు మాట్లాడుతూ మీపిల్లలను మా ప్రభుత్వ బడిలో చేర్చండి,వారికి చదువు చెప్పే బాధ్యత మాది. వారికి చదువు రాకపోతే మమ్ములను నిలదీయండి. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏమాత్రం తీసిపోకుండా వారి కంటే మెరుగ్గా విద్యా బోధన గావించి,మీ పిల్లలను తీర్చిదిద్దుతామన్నారు. మాపై నమ్మకం ఉంచి మీ పిల్లలను మన ఊరి బడిలోనే చేర్చి,మన ఊరి బడిని బలోపేతం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దాత ఎన్.వెంకటేశ్వర ఆచారి పాఠశాలకు సౌండ్ సిస్టం మరియు ప్రింటర్ విరాళంగా అందజేయడం అయినది. భవిష్యత్తులో కూడా పాఠశాలకు మరింత సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. తదనంతరం ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పండి అంటూ కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే కొన్ని అభ్యసన కృత్యాలు చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సుభాషిని,ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణారెడ్డి,వీరారెడ్డి,గ్రామ పెద్దలు,దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవి సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్

ప్రజాభూమి పోరుమామిళ్ల :





శ్రీ వైష్ణవి సి.బి.ఎస్.ఇ. స్కూల్ లో లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ ముఖ్యఅతిథిగా వచ్చారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న నర్సరీ నుండి 3 వ తరగతి వరకు లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరంగా ఉంది విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడానికి చక్కటి వేదికను ఏర్పాటు చేసినటువంటి పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణి మేడంకి అభినందనలు. పిల్లల యొక్క సర్వతోముఖాభివృద్ధి కి కావలసినటువంటి అన్ని వసతులను నేను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాను ఈ సంవత్సరం అంతా లీడ్ ప్రోగ్రాం మరియు రోబోటిక్స్ మొదలగు అనేక ప్రోగ్రాములను ఇంప్లిమెంట్ చేశాము దానికి సహకరించినటువంటి విద్యార్థులు తల్లిదండ్రులు అందరికీ కృతజ్ఞతలు అలాగే మళ్ళీ వచ్చే సంవత్సరం కూడా అనేక కొత్త కొత్త విధానాలను ప్రవేశపెట్టాలని తలిచాము.ఇదే విధంగా మళ్ళీ సంవత్సరం కూడా పిల్లలఅభివృద్ధికి సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి దానికి తగ్గట్టుగా విద్యార్థులను మెరుగుపరచడానికి మేము ఎప్పుడు ముందుంటాము. నేటి కాలంలో విద్యార్థులు మొబైల్ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టే అవకాశం ఎక్కువగా ఉంది . కావున తల్లిదండ్రులే అతి ముఖ్యంగా శ్రద్ధ వహించినట్లయితే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించవచ్చు అని తెలిపారు. లీడ్ ప్రోగ్రాం వలన విద్యార్థుల్లోనే భాషా నైపుణ్యాన్ని ఎంతో చక్కగా పెంపొందించవచ్చు అని తెలిపారు. అలాగే తర్వాత సంవత్సరం కూడా ఇంగ్లీష్ ల్యాబ్ ను నిర్వహించి దానిద్వారా విద్యార్థులు అనర్గళంగా చదవడం, మాట్లాడడం నేర్చుకుంటారు. కావున ఇలాగే విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి విద్యార్థుల అభివృద్ధిలో తోడ్పడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో చక్కగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు అలాగే సి.బి.ఎస్.ఇ. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నమిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

## -కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :



కడప నగరంలోని మార్కెట్ యార్డ్ వేదికగా ఈరోజు నిర్వహించిన కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో రైతులకు అందుతున్న సదుపాయాలు, పంట ఉత్పత్తుల, క్రయవిక్రయాలు, యార్డ్ అభివృద్ధిపై కమిటీ సభ్యులు, అధికారులతో ఆమె సుదీర్ఘంగా చర్చించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు మార్కెట్ యార్డ్‌లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతులు తాము పండించిన పంటను ఎటువంటి ఆటంకాలు లేకుండా సులభంగా అమ్ముకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి. యార్డులో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడంతో పాటు, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. మార్కెట్ యార్డ్ సమగ్ర అభివృద్ధికి కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈసమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కడప నగరంలో 21వ డివిజన్ లో సిసి రోడ్లకు భూమి పూజ -ఎమ్మెల్యే మాధవి రెడ్డి


ప్రజా భూమి,కడప సిటీ:



కడప నగర అభివృద్ధిలో భాగంగా మరో కీలక అడుగు పడింది. 21వ డివిజన్ సి.పి . బ్రౌన్ గ్రంథాలయం సమీపంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ఈ రోజు భూమి పూజ చేసి పను లు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఓబి పనులు పూర్తికావడమనేది కడప నగరానికి ఎంతో కీల కం. ఈప్రాజెక్టుఅందుబాటులోకి వస్తే15, 16, 17, 19, 21వ డివిజన్లలోని దాదాపు20, 000 మంది జనాభాకు నేరు గా రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది అన్నారు. గతంలో రైలువచ్చేసమయంలోగంటల తరబడి ట్రాఫిక్‌లో ఆగిపోవాల ల్సి వచ్చేది. ఇప్పుడు ఈ రోడ్డు పనులు పూర్తయితే ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రజ లందరూ సులభంగా రింగ్ రోడ్డుకు చేరుకునే అవకాశం ఉంటుంది అని వివరించారు. నగర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అభ్యాధ నిక మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగు తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి,స్థానిక మున్సిపల్ అధికారులు,కూటమి నా య కులు,స్థానిక ప్రజలు పాల్గొ న్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.


ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా కలసపాడు మండలం ముద్దుమారుపల్లి గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానియేల్ (16) గత నెల 6 తేదీన పోరుమామిళ్ల మండలంలోని డంపింగ్ యార్డ్ సమీపాన రెడ్డికథవాలో అనుమానాస్పద మృతి చెందాడు. మృతుడు పోరుమామిళ్ల వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అలాగే కాశి నాయన మండలం గంగన్న పల్లె గ్రామానికి చెందిన కందుల దిలీప్ (25) గత నెల 22వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించడంతో మార్చి రెండవ తారీఖున తిరుపతి సిమ్స్ లో చనిపోయాడు. దిలీప్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. వీరి ఇరువురి కుటుంబాలను పరామర్శించి మృతి చెందిన కారణాల గురించి అడిగి తెలుసుకున్న మందకృష్ణ మాదిగ. మృతుడు దిలీప్ ది ఆత్మహత్య కాదు ప్రేమ వివాద హత్యను అన్న మందకృష్ణ మాదిగ. పోలీసులు ఈ కేసులను నీరు కార్చకుండా సమగ్ర విచారణ జరిపించి హత్యకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్న మందకృష్ణ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలిరండి

## -పిలుపునిచ్చిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

నేడు జరగబోయే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు వైకాపా నాయకు లు, కార్యకర్తలు, కౌన్సిలర్లు అభిమానులు, వివిధ సంఘ నాయకులు, ప్రజలు తరలిరావాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని 16 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఉదయం 09:00 గంటలకు పులివెందుల లోని స్థానిక భాకరాపురం లో ఉన్న వైయస్ జగన్ క్యాంపు కార్యాలయం లో పార్టీ జెండా ఎగురవేసే కార్యక్రమం తదుపరి 09:30 నిమిషాల నుంచి మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా తొండూరు మండల ఇంచార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి , వేంపల్లి సతీష్ రెడ్డి , దుష్యంత్ రెడ్డి తదితరులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళలకు 14రోజులపాటు ఉచితంగా స్కూల్ బ్యాగుల తయారీ శిక్షణ



ప్రజాభూమి, సిద్దవటం; మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మాధవరం-1 గ్రామ పంచాయతీ రోడ్డు నెంబర్ 13లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమం ఫిబ్రవరి 28 నుండి మార్చి 12 వరకు 14 రోజుల పాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ శిబిరంలో 23 మంది మహిళలను గ్రూపుగా ఏర్పాటు చేసి 'స్కూల్ బ్యాగుల తయారీ'పై శిక్షణ ఇస్తున్నారు. శిక్షణా నిర్వాహకులు సుధాకర్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొంది సొంతంగా రాణించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అభ్యర్థులకు శిక్షణతో పాటు 14రోజులు ఉచిత భోజన సౌకర్యం కల్పించామని గురువారంతో శిక్షణ పూర్తి అవుతుందని శిక్షణ పూర్తి చేసుకున్న వారు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కెనరా బ్యాంక్ ద్వారా లోన్ సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకురాలు సుమలత మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు 'హెచ్‌పివి' టీకా తప్పనిసరి



ప్రజాభూమి, సిద్ధవటం: మహిళలు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు 14 నుండి 15 ఏళ్లలోపు బాలికలు తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. బుధవారం పార్వతిపురం హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. 4 వేలకు పైగా ఖర్చయ్యే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అర్హులైన బాలికలు గురువారం ఉదయం 9 గంటల నుండి ఆధార్ కార్డుతో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకా వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం: పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు కడపకు చెందిన శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. సిద్ధవటం మండలం పార్వతీపురంలోని యస్.పి.బి.వి.డి సభా హైస్కూల్, జి.వి.యస్ ఓరియంటల్ హైస్కూల్ మరియు ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలోని ఏవి యస్ ఓరియంటల్ హైస్కూళ్లలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, స్కేలుతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శిగా శ్రీరాందాసు వెంకటసుబ్బయ్య నియామకం



ప్రజాభూమి, సిద్దవటం: కడప జిల్లా సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ (యస్.కె.ఆర్ నగర్) గ్రామానికి చెందిన శ్రీరాందాసు వెంకటసుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శిగా నియమితులయ్యారు. గత ఏడాది డిసెంబర్ 28న తిరుపతిలో జరిగిన సంఘం తొలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా, జనవరి 8న నియామక పత్రాన్ని అధికారికంగా జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘం పెద్దలకు వెంకటసుబ్బయ్య బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నా మీద విశ్వాసంతో ఇచ్చిన పదవికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# 11వ బెటాలియన్‌లో ఘనంగా 'మాక్ అసెంబ్లీ'




ప్రజాభూమి, సిద్ధవటం: విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, జ్ఞాపక శక్తి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు చదువుతో పాటు అన్ని రంగాల్లో వారు రాణించాలని ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భాకరాపేట సమీపంలోని బెటాలియన్ ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులచే 'మాక్ అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉల్లాసం మరియు నైపుణ్యతను పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పోతులూరయ్య, అసిస్టెంట్ కమాండెంట్ ప్రసాద్, ఆర్ఎస్ఐలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకోం

## టీడీపీ నేత సామ శ్రీనివాసులు హెచ్చరిక

ప్రజాభూమి, సిద్దవటం: మండలంలో భూ కబ్జాలు మితిమీరిపోతున్నాయని, పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని కొత్తమాధవరం 1,2,3 వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ సామ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ.. శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 425/1లో, పి.హెచ్.సి వెనుక ఉన్న ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని జేసీబీలతో చదును చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. 1983లోనే ఈ ఐదు ఎకరాల స్థలాన్ని ఆరోగ్య కేంద్రం కోసం కేటాయించారని, ఈ అంశాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మండలవ్యాప్తంగా సాగుతున్న భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి, ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 12 మార్చి 2025


# సూళ్లూరుపేటలో గంజాయి మరియు మాదకద్రవ్యాల విక్రయాలను అరికట్టాలి

## వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్..

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించడంది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు తిరుపతి జిల్లా కార్యదర్శి హెచ్.లోకేష్ పాల్గొన్నారు. లోకేష్ మాట్లాడుతూ, సూళ్లూరుపేటలో గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఎక్కువగా విక్రయాలు జరుగుతున్నాయి, సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు మరియు కళాశాల ఆవరణంలోనే గంజాయ విక్రయాలు ఎక్కువగా ఉన్నాయి, ఈ గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు మరియు యువకులు ఎక్కువగా బానిసలు అవుతున్నారు దీనిపై వెంటనే ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు గంజాయి మాధకాద్రవ్యలు అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము, బయట ప్రాంతాలలో సూళ్లూరుపేట అంటేనే గంజాయికి నిలయం అని ఆరోపణ వస్తున్నాయి అసలు సూళ్లూరుపేట అంటేనే ఒక చరిత్ర కలిగిన పట్టణంగా గుర్తింపు పొందింది ఇదే సులూరుపేటలో సతీష్ దావత్ స్పేస్ సెంటర్ షార్,అలాగే శ్రీ చెంగాలమ్మ ఆలయం, కంపెనీలు ఇలా చెప్పుకో దగ్గ ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి ఇవన్నీ వదిలేసి ఇవాళ గంజాయి మాదకద్రవ్యాల విక్రాయాలు అతివేగంగా సులూరుపేటలో దూసుకుపోవడం అది అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం ఇవాళ దేశ భవిష్యత్తు విద్యార్థుల, యువకుల చేతిలో ఉన్నాయని రాజకీయ నాయకులు చెప్పడం, అదే విద్యార్థిలు, యువకులను గంజాయి,మాదకద్రవ్యాలు మత్తులో ముంచడం ఇదేనా విద్యార్థులు యువకులు దేశ భవిష్యత్తు మార్చేది అని ప్రభుత్వాన్ని మేము సూటిగా అడుగుతున్నాము.ఇది సరైన పద్ధతి కాదు అధికారులు వెంటనే స్పందించి ఈ విక్రయాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు పి వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు పి నాగరాజు, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు జి హరికృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన సదస్సు.....




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు పోలీసు అధికారులు చేపట్టారు ఇందులో భాగంగా ఎం.ఆర్. పల్లి లోని జెడ్పి హైస్కూల్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులు మరియు ప్రజలకు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాలు పాటించడం, రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సంజీవ కుమార్ . ట్రాఫిక్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. విద్యార్థులు మరియు ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని పోలీస్ అధికారులు సూచించారు.

# 24న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## మార్చి 25న పసుపు దంచే కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 24వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మార్చి 24న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

మార్చి 25న పసుపు దంచే కార్యక్రమం :ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మార్చి 25న ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. మార్చి 27న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 01వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో ఈ పసుపును వినియోగించనున్నారు.

# 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం-వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల:

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు :కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

# నారావారిపల్లిలో జాతీయ గైనకాలజికల్ క్యాన్సర్ దినోత్సవం అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా నారావారిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో జాతీయ గైనకాలజికల్ క్యాన్సర్ దినోత్సవం--2026 సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా క్యాన్సర్ అవగాహన కరపత్రాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌పై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చుని, ప్రజలు ఇలాంటి వైద్య సేవలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం క్యాన్సర్ రకాలు, నివారణ మార్గాలపై ఏర్పాటు చేసిన అవగాహన బ్యానర్లను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో భాగంగా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ "పింక్ బస్" వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మహిళల్లో గైనకాలజికల్ క్యాన్సర్‌పై ముందస్తు పరీక్షలు నిర్వహించడమే ఈ శిబిరం లక్ష్యమని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ కనిపించడం లేదంటూ పరిపాలన భవనం ముందు బ్యానర్... తిరుపతిలో చర్చనీయాంశం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) చైర్మన్ కనిపించడం లేదంటూ టిటిడి పరిపాలన భవనం ముందు బ్యానర్ ఏర్పాటు చేయడం తిరుపతి నగరంలో చర్చనీయాంశంగా మారింది. దేవస్థానం వంటి ప్రతిష్టాత్మక సంస్థకు సంబంధించిన అంశంపై ఇలాంటి బ్యానర్ పెట్టడం చాలా ప్రమాణస్యమైన చర్యగా పలువురు అభిప్రాయపడు తున్నారు.సాక్షాత్తుగా టిటిడి పరిపాలన భవనం సమీపంలో ఈ బ్యానర్ కనిపించడం భక్తులు, స్థానిక ప్రజల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఘటనపై తిరుపతి నగర ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిటిడి వంటి విశ్వాసానికి ప్రతీకగానిలిచిన సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా ఇలాంటి చర్యలు జరగడం తగదని వారు అంటున్నారు.ఇలాంటి ఘటనలపై టిటిడి అధికారులు వెంటనే స్పందించి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు. ఈ ఘటన ప్రస్తుతం తిరుపతి నగరంలో చర్చనీయాంశంగా మారింది.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం -కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్, ఆధ్వర్యంలో బుధవారం కచ్చపి ఆడిటోరియంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సభ్యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణ కు వెళ్లే వారు ప్రజలతో మార్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. పారిశుధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు శ్రీనివాస్, స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ప్రకాశం రోడ్డు -1 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు గర్భాశయ మొక్క క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా ప్రారంభిం చబడినది.గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ కు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని, అలాగే 14 ఏళ్ల వయసున్న అమ్మాయిలకు హెచ్పీవీ వైరస్ సోకకుండా ముందస్తు వ్యాక్సినేషన్ వేసేందుకు నేటి నుంచి ఏర్పాట్లు చేసిందని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యంద్రాలోనూ అలాగే పట్టణ ఆరోగ్యంద్రాలోనూ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందనితెలియచేసినరు . జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ కూడా వారి పరిధిలో ఉన్నటువంటి 14 సంవత్సరంలో బాలికలు అందరికీ కూడా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ తర్వాత ఈ వ్యాక్సిన్ వేయాలని ఏరోజుకారోజు జిల్లా కార్యాలయానికి రిపోర్ట్ ను పంపాలని డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. మహిళల జీవితాలను ఛిన్నాభిన్నం చేసే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముందు వరసలో ఉంటుందిని ,ఈ వ్యాధి బారిన పడకుండా జిల్లాలో ఇప్పటికే గుర్తించిన 14455 మంది 14 సంవత్సరముల బాలికలశీదరికీ గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి( హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా అందించటం జరుగుతుందని డాక్టర్ శాంత కుమారి జిల్లా ఇమినైజేషన్ అధికారి తెలియజేసినారు .సదురు కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా ఇంపాక్ట్ తిరుపతి' శిక్షణా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి చుట్టుపక్కల ప్రాంతల్లోని యువత మరియు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించ తలపెట్టిన 'మెగా ఇంపాక్ట్ తిరుపతి' ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమ పోస్టర్‌ను తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన



కార్యదర్శి,డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి .బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నమని తెలిపారు. నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసం పెంచడం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు మరియు కెరీర్ గైడెన్స్ అందించడమే ఈ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేయనున్నారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం కూడా చాలా ముఖ్యమని,తిరుపతి పరిసర ప్రాంత విద్యార్థులు మరియు యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. మన యువతను భావి భారత నాయకులుగా తీర్చిదిద్దేందుకు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుంది," అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ స్థానిక ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణ .దశదిన కర్మక్రియలకు హాజరై నివాళులర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . నేడు కీ.శే. జి. కృష్ణ .దశదిన కర్మక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణ చిత్రపటానికి వేసి నివాళులర్పించి,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 14-15 సంవత్సరాల మధ్యఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

## -నెరబైలు పి హెచ్ సి డాక్టర్ సుమంత్.

ప్రజాభూమి ప్రతినిధి :యర్రావారిపాలెం



యర్రావారిపాలెం మండలం నెరబైలు పి హెచ్ సి నందు బుధవారం నెరబైలు పి హెచ్ సి డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ టీకాను 14-15 సంవత్సరాల మధ్య వయసుఉన్న పిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను ఇవ్వడం జరిగింది.డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ మహిళలు అధికసంఖ్య లో క్యాన్సర్ బారిన పడుతున్నారని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఇది గమనించి క్యాన్సర్ మరణాలు తగ్గించాలి అనే ఉద్దేశం తో హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమం లో భాగంగా నెరబైలు పి హెచ్ సి లో వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ, స్థానిక పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు : కలవగుంట భరత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు




మండలంలోని చిట్టత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సంఘ సేవకులు కలవ గుంట భరత్ రెడ్డి ఆకాంక్షిం చారు. తొట్టంబేడు మండలం




చిట్టత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. అదేవిధంగా రగ్బీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపుతున్న పదో తరగతి చదువుతున్ దయాసాగర్ అనే విద్యార్థిని ప్రోత్సహిస్తూ తనవంతు ఆర్థిక సాయం చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు అని, ఈ పరీక్షల్లో సాధించే ఫలితాలే ఉన్నత శిఖరాలకు దారి చూపుతాయని పేర్కొన్నారు. "ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ ఉంటుంది. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయం" అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన దయాసాగర్ వంటి క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సుబ్రహ్మణ్యం, తెలుగు ఉపాధ్యాయురాలు లోకనాయకి, బేబీ త్రిషికా రెడ్డి,గురునాథం, వాసు, నాగరాజు, దానా, వెంకటేష్, మోతీష్, శ్యామ్, గోపి, రవి, రాము, లోకేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండదండలు అందిస్తుంది : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



నారావారిపల్లెలో కొందరు మామిడి రైతులకు కవర్లను 50% సబ్సిడీతో అందించిన ఎమ్మెల్యే . చంద్రగిరి మండలం మొత్తం 11 లక్షల 25వేల కవర్లను (మామిడికాయల తొడుగు) ఉద్యానవన రైతులకు అందించనున్న కూటమి ప్రభుత్వం. త్వరలోనే ప్రతి



రైతుకు ఈ కవర్లు అందే విధంగా చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే .మామిడికాయలకు ఈ కవర్లు తొడగడం వల్ల నాణ్యమైన పంట దిగుబడి కి వచ్చి రైతు మంచి లాభాలు ఆర్జిస్తారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# రేణిగుంటలో ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

## -రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే కఠిన చర్యలు : డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




రేణిగుంట పట్టణంలో నడుస్తున్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు, తిరుపతి జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను పరిశీలించి, రిజిస్ట్రేషన్ పత్రాలు, వైద్యుల అర్హతలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఒక పంటి ఆసుపత్రిపై ఫిర్యాదులు రావడంతో తనిఖీల కోసం వచ్చినట్లు తెలిపారు. అయితే సంబంధిత ఆసుపత్రి మూసివేసి ఉండటంతో సమీపంలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులను కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. మొత్తం ఐదు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను పరిశీలించామని, అందులో కొన్ని ఆసుపత్రులు సరైన రిజిస్ట్రేషన్



లేకుండా నడుస్తున్నట్లు గుర్తించామని వెల్లడించారు. కొన్ని చోట్ల అర్హత కలిగిన వైద్యులు ఉన్నప్పటికీ డిస్ట్రిక్ట్ అథారిటీ వద్ద అవసరమైన రిజిస్ట్రేషన్ లేనివాటిని,గుర్తించామని తెలిపారు. అలాగే పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన అనుమతులు కూడా కొన్ని ఆసుపత్రులు పొందలేదని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తే సంబంధిత ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక ఆసుపత్రి విషయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినట్లు సమాచారం ఇచ్చారని, దానిని పరిశీలించి అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతితో రిజిస్ట్రేషన్ మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. అదేవిధంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నకిలీ వైద్యులు సేవలందిస్తున్నారనే ఫిర్యాదులు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని డీఎంహెచ్‌వో అన్నారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా పనిచేస్తున్న ఆసుపత్రుల గురించి వైద్య శాఖకు సమాచారం అందించాలని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పి,హెచ్,సి, చక్రపాణి, డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ నందు ప్రగతి సంస్థ , ఏర్పాటుచేసిన స్టెమ్ సెంటర్

ప్రజాభూమి ప్రతినిధి :ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు జడ్పీహెచ్ఎస్ నందు ప్రగతి సంస్థ , ఏర్పాటుచేసిన స్టెమ్ సెంటర్ సందర్శనలో భాగంగా ఇంటర్ టెన్త్ క్లాస్ విద్యార్థులతో, ప్రగతి సంస్థ డైరెక్టర్ కె వి రమణ ముఖాముఖి మాట్లాడుతూ స్టెమ్ సెంటర్ యొక్క ఉపయోగాలను అడిగి తెలుసుకుంటూ,స్టెమ్ సెంటర్ ఎలా ఉపయోగపడుతుందని అడుగుతూ పరీక్షల సమయం కాబట్టి బాగా చదువుకొని, ఎగ్జామ్స్ బాగా రాయండి అని,ప్రశాంతంగా అరగంట ముందు పరీక్ష కేంద్రాన్ని చేరుకోండి అని చెప్తూ పిల్లలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షల కిట్టు ప్రధాన ఉపాధ్యాయుల, పాఠశాల సిబ్బందితో కలిసి, విద్యార్థులకు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ, ప్రగతి సంస్థ ఏర్పేడు జడ్పీహెచ్ఎస్ కి స్టెమ్ సెంటర్ ఇవ్వడం, పేద విద్యార్థులందరికీ కూడా,ఇది మరింత ఉపయోగపడి విద్యార్థుల యొక్క మెరుగైన జ్ఞాన సంపదకు ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా ఇంటర్ విద్యార్థులు సాంకేతికపరమైనటువంటి గ్రూపులలో ఉత్తీర్ణత సాధిస్తున్నారు.ప్రగతి సంస్థ డైరెక్టర్ కే వి రమణ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని లక్ష్మీ మాట్లాడుతూ సైన్స్ విద్యార్థుల శాతం పెరగడానికి కారణం ప్రధానంగా స్టెమ్ సెంటర్ అని పాఠశాలలో విద్యార్థులకు బోధించడానికి డైరెక్ట్ గా స్టెమ్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని , కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు బోధిస్తున్నామని ఇంతటి సహకారం అందించినటువంటి ప్రగతి స్టెమ్ సంస్థకు సన్ టీవీ కి ధన్యవాదములు చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రగతి సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు

# విద్యార్థులకు, వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీం పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్. మార్గదర్శకత్వంలో ఈరోజు శక్తి టీం పోలీసులు తిరుపతి నగరంలోని తాటితోపు, వెంకటపతి నగర్, శ్రీ కపిలేశ్వరస్వామి హై స్కూల్ విద్యార్థులకు, అలాగే వినాయక సాగర్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత, మంచి స్నేహాలు ఆరోగ్యం మరియు పోషణ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తి తన జీవిత స్థాయిని ఎలా పెంపొందించుకోవచ్చో వివరించి, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండేలా మెలగాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతగా



వ్యవహరించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు చేసుకోకుండా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానం గురించి కొన్ని కేస్ స్టడీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇదే సందర్భంగా యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సైబర్ నేరాలు గురించి కూడా వివరించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ సెర్చింగ్ సమయంలో జరిగే మోసాలు, టెక్నాలజీ దుర్వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా అవసరానికి తీసుకునే లోన్ యాప్‌ల వల్ల జరిగే మోసాలు గురించి హెచ్చరించారు. అలాగే చైల్డ్ కిడ్నాప్, డ్రగ్స్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, చైల్డ్ లేబర్, చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు పిల్లల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 112 (ఎమర్జెన్సీ), 1972 (చైల్డ్ హెల్ప్‌లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా తెలియజేశారు. విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో శక్తి టీం పోలీసులు, సంబంధిత పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏర్పేడు ముస్లిం కమిటీ వినతి -- స్థలం కేటాయింపుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు ప్రాంతంలో ఈద్గా కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరుతూ ముస్లిం మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు బుధవారం రోజున బొజ్జల సుధీర్ రెడ్డి ను ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం ఏర్పేడు చెరువు కలుజు వద్ద ఉన్న ప్రదేశాన్ని ముస్లిం సోదరులు ఈద్గా మరియు స్మశానంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే ఆ ప్రాంతంలో చెరువు కట్టపై ఒకవైపు మలయాళ స్వామి విగ్రహం, మరోవైపు చర్చి నిర్మాణం ఉండటంతో మత ప్రార్థనలు నిర్వహించేందుకు సరిపడ స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతానికి ఉన్న ప్రదేశాన్నిస్మశానంగాఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా తహసీల్దార్‌తో మాట్లాడి ముస్లిం సోదరులకు మరో అనువైన ప్రదేశంలో స్థలం కేటాయించేలా చర్యలుతీసుకుంటానని హామీఇచ్చారు.కొత్తగా కేటాయించే స్థలంలో ఈద్గా నిర్మించుకుని భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మలయాళ స్వామి విగ్రహం ఏర్పాటు చేసిన ప్రదేశం నుంచి మరింత ఆక్రమణలు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. మలయాళ స్వామి పేరుతో ఎవరైనా స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నమయ్య సంకీర్తనలను రాగిరేకుల నుండి పరిష్కరించి బాణీలు కట్టిన ఘనత రాళ్లపల్లి వారిదే

## -- ఆచార్య కొడిదల శోభ

## -- అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ 47వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల:

శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ విశేష కృషి చేశారని ఎస్‌పిడబ్ల్యు మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాల తెలుగు అధ్యాపకులు డా.శోభ తెలిపారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో బుధవారం ఉదయం శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 47వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా. శోభ "రాళ్లపల్లి వారు దర్శించిన సారస్వతా లోకము" అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తెలుగు సాహిత్యంలోని విశాలమైన సారస్వత ప్రపంచాన్ని లోతుగా అధ్యయనం చేసి తమ రచనల ద్వారా పాఠకులకు పరిచయం చేసిన మహానుభావులని తెలిపారు. ఆయనకు ఉన్న విస్తృతమైన పాండిత్యం, సాహిత్యంపై ఉన్న అపారమైన అభిరుచి, పరిశీలనాత్మక దృష్టి కారణంగా సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను సమగ్రంగా అర్థం చేసుకుని వాటి సౌందర్యాన్ని స్పష్టంగా వివరిస్తూ సాహిత్యాభిమానులకు మార్గదర్శకత్వం చూపారని ఆమె పేర్కొన్నారు. రాళ్లపల్లి వారు తమ రచనల ద్వారా తెలుగు సారస్వతాన్ని సమృద్ధిగా చేసి సాహిత్య లోకానికి చిరస్థాయిగా నిలిచే సేవలు అందించారని ఆమె కొనియాడారు.

తరువాత నగరికి చెందిన తెలుగు పండితులు డా. మలేపట్టు పురుషోత్తమాచారి "రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి జీవితం -- రచనలు" అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తెలుగు సాహిత్యం మరియు సంగీత రంగాలలో విశిష్టమైన సేవలు చేసిన మహనీయులని తెలిపారు. ఆయన జీవితమంతా సాహిత్యాభివృద్ధికి అంకితమై ఉండి అనేక విలువైన రచనలు చేసి తెలుగు భాషకు కీర్తి తీసుకొచ్చారని చెప్పారు. అలాగే ఆయన పండితత్వం, సంగీతంపై ఉన్న లోతైన జ్ఞానం మరియు సాహిత్యంపై ఉన్న అభిరుచి కలిసి ఆయనను గొప్ప రచయితగా, పండితునిగా నిలబెట్టాయని కొనియాడారు.అనంతరం ఎస్‌వి విశ్వవిద్యాలయం విశ్రాంత అచార్యులు ఆచార్య దామోదర్ నాయుడు "విమర్శకుడిగా రాళ్లపల్లి" అనే అంశంపై ప్రసంగిస్తూ, రాళ్లపల్లి వారు తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానం పొందిన మహనీయులని కొనియాడారు. రాళ్లపల్లి గారు కేవలం సంగీత విద్వాంసుడిగానే కాకుండా, సాహిత్యాన్ని లోతుగా అర్థం చేసుకుని విశ్లేషించే నిశితమైన విమర్శనా దృష్టి కలిగిన గొప్ప సాహిత్య విమర్శకుడిగా గుర్తింపు పొందారని చెప్పారు. వారి విమర్శలు లోతైన అధ్యయనం, నిష్పాక్షికత మరియు విశ్లేషణాత్మకతతో కూడి ఉండి తెలుగు సాహిత్య విమర్శకు విశేష సేవ చేశాయని వివరించారు.

పుష్పాంజలి : కాగా,ఉదయం శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ మార్గంలోని శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త, అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి మేడసాని మోహన్, సంచాలకులు లత, ఇతర అధికారులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డిని సత్కరించిన మహిళా అధికారులు..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగాపాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డిని పాకాల మండల మహిళా అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి,టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి'కి అభినందనలు తెలియజేశారు.భారతదేశంలో తండ్రి ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని చెప్పారు.కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం'తల్లికి వందనం' ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని చెప్పారు.అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవరావు, డిప్యూటీఎంపీడీవోశశిరేఖ,ఏవో శాంతి ,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రాంతాన్ని అరుదైన ఖనిజ కారిడార్‌లో చేర్చాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి



అరుదైన ఖనిజాల అభివృద్ధి, వాటి ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన ఖనిజాల కారిడార్‌ల ఏర్పాటు, తిరుపతి ప్రాంతాన్ని కూడా అందులో చేర్చే అవకాశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు శాఖతో పాటు ప్రధాన మంత్రి కార్యాలయ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. కేంద్ర బడ్జెట్ 2026--27లో ఖనిజ సంపద కలిగిన తీర రాష్ట్రాలైన ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రత్యేక అరుదైన ఖనిజాల కారిడార్‌ల ఏర్పాటుకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కారిడార్‌ల ద్వారా దేశంలో అరుదైన ఖనిజాల ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగల శక్తివంతమైన వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోడియమియం, ప్రసియోడియమియం, సమారియం వంటి అరుదైన ఖనిజాల ఉత్పత్తిని పెంచడం, వాటితో తయారయ్యే అయస్కాంతాల దేశీయ తయారీకి ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఉందన్నారు. అలాగే అరుదైన ఖనిజాల తవ్వకం నుండి తయారైన ఉత్పత్తి వరకు జరిగే మొత్తం ప్రక్రియలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కారిడార్‌ల కోసం తగిన ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి గుర్తించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. భవిష్యత్ దశల్లో ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా తిరుపతి ప్రాంతాన్ని కూడా ఈ కార్యక్రమంలో చేర్చే అవకాశాలను పరిశీలించాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# మొల్లమాంబ జయంతిని జయప్రదం చేయండి.

**కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ పిలుపు.....**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తెలుగు సాహిత్య చరిత్రలో తొలి మహిళా కవయిత్రిగా చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ జయంతిని ఈ నెల 13వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అపూర్వమైన సేవలు అందించిన గొప్ప కవయిత్రి అని పేర్కొన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో అమూల్యమైన గ్రంథంగా నిలిచిందన్నారు. సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో రామాయణాన్ని రచించి తెలుగు భాషకు ప్రత్యేక కీర్తి తీసుకొచ్చిన మహనీయురాలిగా మొల్లమాంబ సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్చి 13వ తేదీన మొల్లమాంబ .జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మొల్లమాంబ సేవలను స్మరించుకుంటూ పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.అందువల్ల కుమ్మర కుల సోదరులు, శాలివాహన బంధు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ కోరారు.

# లోక్‌సభ స్పీకర్‌పై తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం -: వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి


ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి



పార్లమెంటులో లోక్‌సభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నట్లు తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో స్పష్టం చేశారు. సభలో మాట్లాడుతూ స్పీకర్ పదవికి, పార్లమెంటు సంప్రదాయాలకు ఉన్న గౌరవాన్ని కాపాడటం కోసమే తమ పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. తమ పార్టీ ఏ కూటమికీ చెందినది కాదని, తాము ఎన్డీయే కూటమిలోనూ లేమని, ఇండియా కూటమిలోనూ లేమని ఆయన పేర్కొన్నారు. సభ గౌరవం, స్పీకర్ స్థానం పరిరక్షణ దృష్ట్యా ఈ విషయంలో తాము స్పష్టమైన వైఖరి తీసుకున్నామని చెప్పారు. స్పీకర్ పదవి రాజకీయ పదవి కాదని, అది రాజ్యాంగబద్ధమైన పదవని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఆ కుర్చీకి ప్రతి సభ్యుడు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలకు మేలు జరిగే అంశాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తమ పార్టీ సమర్థిస్తుందని, అదే సమయంలో ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్పీకర్ తీసుకునే ప్రతి నిర్ణయం అందరికీ నచ్చకపోవచ్చు కానీ అవన్నీ పార్లమెంటరీ నిబంధనల ప్రకారమే జరుగుతాయని చెప్పారు. సభ సజావుగా నడవాలంటే స్పీకర్ స్థానాన్ని గౌరవించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను లోక్‌సభలో లేవనెత్తడానికి గౌరవ స్పీకర్ శ్రీ ఓం బిర్లా తగిన అవకాశాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అందువల్ల స్పీకర్‌పై ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తాము వ్యతిరేకిస్తున్నామని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు. సభ హుందాతనాన్ని, పార్లమెంటరీ సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతోనే తమ పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# బి ఎన్ కండ్రిగ లో వాహన తనిఖీలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై హరిప్రసాద్ సూచన

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను సబ్‌ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తన సిబ్బందితో కలిసి చేపట్టారు. రహదారిపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, బీమా పత్రాలు వంటి వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అధిక వేగంతో వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. యువత ఎక్కువగా రాష్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పేర్కొంటూ డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కొంతమంది వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భద్రతా చర్యలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలియజేశారు

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### - తాడేపల్లిలో జగన్‌ను కలిసిన జొన్నల గోపాల్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని తాడేపల్లిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తిరుపతి జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి తన కుమారుడు రూప్ సాయితో కలిసి మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం మరియు పరిసర మండలాల్లో పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. ముఖ్యంగా గ్రామ, మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, కార్యకర్తలను మరింత చురుకుగా పనిచేయించే అంశాలపై జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సత్యవేడు నియోజకవర్గంలో పార్టీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. అలాగే నియోజకవర్గ బాధ్యుడు నూకతోటి రాజేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో జొన్నల గోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం జొన్నల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత సూచించిన మార్గదర్శకాల మేరకు బి.ఎన్ కండ్రిగ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## కూచిపూడి నృత్యంతో మెప్పించిన రిషిక




ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా పెనుకొండ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న స్వాతి కుమార్తె 9 ఏళ్ల చిన్నారి ఎల్. రిషిక ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను మంత్ర ముగ్ధులను చేసి అందరి ప్రశంసలు అందుకుంది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమంలో రిషికా "అన్నపూర్ణే విశాలాక్షీ" అనే భక్తి గీతానికి అనుగుణంగా కూచిపూడి నృత్యం ప్రదర్శించింది. చిన్న వయస్సులోనే అద్భుతమైన అభినయం, లయబద్ధమైన నృత్య కదలికలతో ఆమె ఇచ్చిన ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. రిషిక ప్రస్తుతం పుట్టపర్తిలోని శ్రీ సాయి కృపా సంగీత నృత్య కళా నికేతన్ లో మాస్టర్ ప్రసాద్ వద్ద కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతోంది. గురువుల మార్గదర్శకత్వంలో సాధన చేస్తూ తన ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు సాగుతోంది. చిన్న వయస్సులోనే ఆమె చూపుతున్న ప్రతిభ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమాజంలో స్త్రీల అభివృద్ధికి జండర్ సమానత్వం ఆవశ్యం - టి.ధనంజయ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

అభివృద్ధి చెందుతున్న సమాజంలో స్త్రీలకు జండర్ సమానత్వం ఆవశ్యమని అందుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి పిలుపు నిచ్చారు. నారాయణవనం మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో బుధవారం జెండర్ మరియు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు అంశాలపై వి ఓ సబ్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడశీ జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ స్థాయి నుంచి జండర్ సమానత్వం సాధించేందుకు ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. ఏ మహిళ వేధింపులకు గురికాకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తెలుసుకోవాలని తెలిపారు. అందుకే సంఘాలలో జెండర్ హెల్త్ పాయింట్ పర్సన్స్ ఎంపిక చేసుకొని వారికి ఎటువంటి సమస్యను తెలుపవచ్చున్నారు. వారు పరిష్కరించని సమస్యలు వివో, ఎమ్మెస్ శాక్ కమిటీలకు తెలిపి పరిష్కరించుకొనవచ్చునని సూచించారు. మండల సమాఖ్యలో జెండర్ రిసోర్స్ సెంటర్ సేవలను అందుకోవాలని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, అన్ని రంగాల్లోనూ మహిళలకు భాగస్వామ్యం అందించాలన్నారు.



ద్వాక్రా మహిళల అపరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యలోపంపై జరిగే నష్టాన్ని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లేకుంటే జరిగే పరిణామాలని తెలుసుకోవాలని కోరారు. అన్ని గ్రామాలలో వాష్ కార్యక్రమాల నందు ముందు చూపుతో అవగాహన పొంది వ్యాధుల బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. పారిశుద్ధ్యంలో భాగంగా మరుగుదొడ్లు వాడటం, బహిరంగ మలమూత్ర విసర్జన సామాజిక దురాచారాన్ని గ్రామాలలో రూపుమాపాలని సూచించారు. సమతుల్య ఆహారం పొందుటకు ప్రతి మహిళ పౌష్టికాహారం పొందడం , పెరటి తోటల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, మిల్లెట్ ఎంటర్ప్రెన్ యువర్ గా తయారు చేయడం చేపట్టవలనన్నారు. సంఘాల సమావేశంలో జండర్, ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు పై అవగాహణ పొందే విధంగాను వి ఓ సబ్ కమిటీలు,వి ఓ ఓ బి, వి ఓ ఏ లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం. ఎన్. రవి మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడమైనది. మహిళా కానిస్టేబుల్ డి. రూప మహిళ ఆత్మ రక్షణకు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమశీలో ఏపిఎం టి. ధనంజయ రెడ్డి, ఏ ఎస్ ఐ ఎం ఎన్ రవి,సి సి లు అరుణ్ కుమార్, నాగేంద్ర రావు, రాజేశ్వరి, మహిళా కానిస్టేబుల్ డి. రూప, ఎం ఎస్ కార్యదర్శి శాంతి, అకౌంటెంట్ మల్లిక,వి ఓ ఏ లు,వి ఓ అధ్యక్షురాళ్ళు,సబ్ కమిటీ మెంబెర్లు పాల్గొన్నారు.

# అమూల్ బ్రాండ్ తరహాలో స్వయం బ్రాండ్

- కౌలు రైతుల రుణాలకు నిబంధనలు అడ్డు కాకూడదు
- అవసరాలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ-వార్డుల్లో సిబ్బంది సర్దుబాటు
- 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

అమూల్ బ్రాండ్ తరహాలోనే డ్వాక్రా ఉత్పత్తుల కోసం రూపొందించిన స్వయం బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న 6వ జిల్లాల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. తొలిరోజు చర్చలో భాగంగా వివిధ అంశాల్లో జరిగిన ప్రగతిని ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ అంశాల్లో కొన్ని కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయ సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేస్తున్నాం. దీని కోసం మహిళా దినోత్సవం రోజున లోగోను కూడా ఆవిష్కరించాం. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో... డ్వాక్రా ఉత్పత్తులకూ అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నాం. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ జరగాలి. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోంది... స్వయంలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యం ఉంది. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉంది. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి.. ఆసక్తిగా ఉంటాయి. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుంది. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుంది. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలి. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలి. 28 జిల్లాలు... 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలి. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకం." అని సీఎం వెల్లడించారు.

**జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాలు**

"జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని ఉద్యోగుల పని తీరును విశ్లేషించుకోవాలి. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగానికీ కంప్యూటర్ అవగాహన తప్పనిసరి అర్హతగా చేర్చేలా సాధారణ పరిపాలన శాఖ చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాల్లో హెచ్‌ఆర్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా సిబ్బంది ఉద్యోగుల సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు. ప్రణాళికా విభాగం ఆన్ లైన్ కోర్సులు తీసుకువచ్చినా ప్రాక్టికల్ నాలెడ్జి వచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులకు రుణాలివ్వడానికి అడ్డంకిగా ఎలాంటి నిబంధనలు ఉండకూడదు. ఏమైనా నిబంధనలు ఉంటే వాటిపై చర్చించి తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయాన్ని రీఓరియంట్ చేయాలి. వ్యవసాయంతో పాటు... ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులు మళ్లాలి. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల్లో మహిళా పోలీసుల సేవలను ఎవరూ వినియోగించుకోవటం లేదు. వారి సేవలను అవసరమున్న శాఖలు వినియోగించుకోవాలి. ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ శాఖలకు ఎక్కువగా అవసరం ఉన్నట్టుగా చెబుతున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా.. ఆ మేరకు సర్దుబాటు చేసుకునేలా కలెక్టర్లకు అధికారాలిస్తున్నాం. స్వర్ణవార్డు, గ్రామ సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాదు.. అవసరానికి అనుగుణంగానే జరగాలి.. రేషనలైజేషన్ ప్రకారమే ఈ బదిలీలు జరగాలి."అని సీఎం ఆదేశించారు.

**రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టాలి**

"రైల్వే ప్రాజెక్టుల పరంగా నిధులకు సమస్య లేదు. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకూ 4 లేన్ల మార్గం చేస్తున్నారు. అన్ని రైల్వే స్టేషన్లనూ ఆధునీకరించే ప్రక్రియను రైల్వే శాఖ చేపట్టింది. దీనిని అందిపుచ్చుకోవాలి. రైల్వే క్రాసింగ్స్ 1137కు పైగా ఉన్నాయి. ఇక్కడ =వాదీ, =ఖదీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. లాజిస్టిక్స్ పార్కులను రైల్వే లైన్లకు అనుసంధానించండి. తక్కువ వ్యయంతో రవాణాకు ఆస్కారం ఉంది. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. విద్యుత్ కొనుగోలు వ్యయంపై ప్రత్యేంగా ఫోకస్ పెట్టాలి.




దేశంలో ఎక్కడా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన పరిస్థితి లేదు.. కానీ మనం ఆ దిశగా ఇప్పటికే అడుగులు వేశాం. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉద్యోగాల కల్పించడంతోపాటు.. మిగతా వారికి స్ఫూర్తిని ఇచ్చేలా ఆ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా బాధ్యత తీసుకుని విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. నైపుణ్యం, కౌశలం పోర్టల్ ద్వారా ఉద్యోగాలు, నైపుణ్య కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యం కల్పించే విషయంలో ఒకే తరహా విధానాన్ని అనుసరించాలి. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి అంశాలను కూడా ప్రాధాన్యతగా చేపట్టాలి. లాజిస్టిక్స్ డెవలప్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలి. లాజిస్టిక్స్ ప్రాజెక్టుల్లో భాగంగా పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పారిశ్రామిక టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలి. ఎంఎస్ఎంఈ విధానం కింద లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఒక్కో జిల్లాలో 5 ఎకరాల్లో హెలీపోర్టులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి, కేంద్రం దీనికి నిధులు ఇస్తుంది. ఆయా జిల్లాల్లో ముఖ్యమైన పట్టణాలు, ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేస్తే ప్రయోజనం కలుగుతుంది."అని సీఎం సూచించారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల సాధనలో పోటీ పడాలి**

"కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించింది. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను సాధించటంలో రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు ఒకదానికి ఒకటి పోటీ పడాలి. శానిటేషన్ నిర్వహణపై ప్రజల్లో కూడా విస్తృత అవగాహన కల్పించాలి. ప్రమాణాలకు అనుగుణంగా పట్టణ, నగర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా ప్రయత్నం చేయాలి. గ్రామాల్లోనూ పరిశుభ్రతపై అంతా దృష్టి సారించాలి. పరిశుభ్రంగా ఉండాలన్నది మన సంస్కృతిలో భాగం, ఆరోగ్య పరంగానూ శుభ్రత అనేది కీలకమైన అంశం. స్మార్ట్ హెల్త్ కేర్, వ్యవసాయంలో సాంకేతికత, విద్య, డిజిటల్ గవర్నెన్సు రంగాల్లో డీప్ టెక్ వినియోగం పెరగాలి. ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ, రోబోటిక్స్ లాంటి టెక్నాలజీల వినియోగాన్ని పెంచితే వేగంగా, తక్కువ వ్యయంతోనే ఫలితాలు అందుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెరగాలి. అగ్రిటెక్ సహా ఏఐ అగ్రానమిస్ట్ అంశాన్ని 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ప్రతీ ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రతీ నెలలో 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో చేపట్టాలి. పంటల్లో యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ప్రోత్సాహకంగా రైతులకు ఉచితంగా నానో యూరియా ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలి. రైతులకు నానో యూరియా ఉచిత సరఫరాపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

# విద్యార్థుల కోసం పాజిటివ్ మాస్క్యులినిటీ అవగాహన

## -శిశు సంక్షేమ శాఖ అధికారిని డి.వెంకటేశ్వరి.

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు:

పీవీకేఎన్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ లో జిల్లా న్యాయ సేవా సంస్థ , సెక్రటరీ భారతి గారు మాట్లాడుతూ సమాజంలో యువత బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు మరియు వివిధ రకాల నేరాల నుంచి దూరంగా ఉండేందుకు విద్యార్థులకు మార్గదర్శనం చేయడం తో పాటు ప్రతి పౌరుడు సమసంజ నిర్మాణం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పోలీసు శాఖకు చెందిన సీఐలు మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా పోక్సో చట్టం గురించి వివరంగా తెలియజేస్తూ, చిన్నారులపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థులు చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా తమను తాము మరియు ఇతరులను రక్షించగలరని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద సందేశాలు లేదా లింకులు వచ్చినప్పుడు వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, ఫేక్ ప్రొఫైళ్లు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిల్ వంటి ఘటనల గురించి విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పోలీసు అధికారులు హెచ్చరించారు. మత్తు పదార్థాల




వాడకం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబాలకు మరియు సమాజానికి కూడా నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే వివిధ హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు లేదా సహాయం అవసరమైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. చట్టాలపై అవగాహనతో పాటు సమాజంలో భద్రత కల్పించడంలో ప్రతి పౌరుడి పాత్ర ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా సమాజంలో భద్రతా భావాన్ని పెంచే దిశగా ముఖ్యమైన సందేశాలు అందించబడ్డాయి. విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పొందిన సమాచారాన్ని తమ జీవితంలో అమలు చేసుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అధికారులు తెలిపారు.

# జగన్ రెడ్డి - రాష్ట్రాభివృద్ధికి స్పీడ్ బ్రేకర్ - డాక్టర్ ఉమేష్ రావు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమలను, కంపెనీలను తరిమేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు కోర్టుల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్ లా మారాడని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు ఆరోపించారు. వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ద్వారా గూగుల్ డేటా సెంటర్ పై హైకోర్టులో పిల్ వేయించడం అంటే రాష్ట్ర భవిష్యత్తుపై జగన్ గొడ్డలి పెట్టు వేయడమే అని,ఇటువంటి పైశాచిక చర్యలు జగన్ రెడ్డి ఒక్కడికే సాధ్యం అని ఆరోపించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1,000 మెగావాట్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ విశాఖకు వచ్చింది అనగానే మొదట 'అదొక గోడౌన్' అని వైసీపీ నేతలతో అనిపించిన జగన్... తర్వాత ప్లేట్ మార్చి గూగుల్ ని తెచ్చింది నేనే అన్నాడు. ఇప్పుడేమో అసలు విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ను రానివ్వకుండా తిరుపతి వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తితో హైకోర్టులో పిల్ వేయించి రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలపై నీళ్ళు చల్లుతున్నాడని ఆరోపిం చారు.



కియా మోటార్స్‌ను తరిమేయాలని, అమరావతిని నాశనం చేయాలని శతవిధాలా ప్రయత్నించిన జగన్ రెడ్డి... ఇప్పుడు విశాఖ గూగుల్‌పై పడ్డారని, అభివృద్ధిని అడ్డుకోవడంలో జగన్ సరికొత్త రికార్డులు సృష్టిస్తూ తన పిచ్చి చేష్టలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ ప్రపంచాన్ని వణికిస్తున్నాడని ఆరోపించారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖకు వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోయి విశాఖ యువతకు ఉజ్వల భవిష్యత్తు దక్కుతుందని తెలిపారు. కానీ, జగన్ రెడ్డి మాత్రం తన పాలనాకాలంలో విశాఖపట్నంలో ఒక్క కంపెనీ రాలేదు, ఇప్పుడు బాబు హయాంలో వస్తే నా పరువు పోతుందన్న అసూయతో ఏకంగా గ్లోబల్ ఇన్వెస్టర్లనే భయపెడుతున్నాడని ఆరోపించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ తన భూదాహానికి విశాఖను మింగేసిన జగన్... అధికారం కోల్పోయాక విశాఖ పై పగబట్టాడని, విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం చూ సి దేశం గర్విస్తోంటే... జగన్ మాత్రం ఆ గూగుల్ ను తరిమేయడానికే కంకణం కట్టుకొని తన వైసీపీ నేతలతో కేసుల మీద కేసులు వేయిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి. నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరు పీహెచ్సీలో డిఐఓ తనిఖీ




ప్రజా భూమి ప్రతినిధి పెళ్ళకూరు

పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శాంతకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ల్యాబ్ మందులు వ్యాక్సిన్ వినియోగంపై ఏఎన్ఎంలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు రికార్డులను పరిశీలించిన తర్వాత ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా నిర్వహిస్తున్నారని ఎటువంటి లోటుపాట్లు లేవని ఆమె పేర్కొన్నారు

# విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల మెరుగుదలే లక్ష్యం

## అన్నమయ్య జిల్లాలో ఉపాధ్యాయుల మదింపు పై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

### 30 మండలాల నుంచి ఉపాధ్యాయుల




ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం మరియు మదింపు విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా అన్నమయ్య జిల్లాలో రెండు రోజుల వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశమని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యూనియన్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు . రాయచోటిలోని అర్చన కాలేజీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 30 మండలాల నుండి ప్రతి మండలం నుంచి ఇద్దరు ఎంఈఓలు, ఇద్దరు సీఆర్‌సీ హెడ్‌మాస్టర్లు, ఇద్దరు ఎస్జీటీలు మరియు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు చొప్పున మొత్తం 8 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్థుల మదింపు ప్రమాణాలను మెరుగుపరచడం మరియు ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనంలో ఉన్న లోపాలను గుర్తించి వాటికి తగిన పరిష్కారాలను కనుగొనే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా 3, 6, 9 తరగతుల విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను సమగ్రంగా అంచనా వేయడంలో ఈ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.బీసీఈబి సెక్రటరీ గంగాధరం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా, పాఠాలలోని భావనలను లోతుగా అర్థం చేసుకునే విధంగా బోధన జరగాలని సూచించారు. అభ్యాస ప్రక్రియలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అసదుల్లా భాష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో విద్యా ప్రమాణాలను విశ్లేషించేందుకు మరియు విద్యార్థుల అభ్యాసంలో ఉన్న బలహీనతలను గుర్తించేందుకు ఈ వర్క్‌షాప్‌లు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. డేటా ఆధారిత విశ్లేషణ ద్వారా విద్యను మెరుగుపరచడానికి అవసరమైన సమాచారం అందుతుందని పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం రెండు రోజులపాటు నాన్-రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతోంది. ఇందులో ఉపాధ్యాయులకు మదింపు విధానాలు, అభ్యాస ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాల అంచనా వంటి అంశాలపై ప్రాక్టికల్ సెషన్లు, గ్రూప్ చర్చలు మరియు కార్యాచరణ ప్రణాళికలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, గిరిబాబు యాదవ్, శ్రీనివాసులు పద్మావతి, శివలక్ష్మి మరియు గోపికృష్ణ మాస్టర్ ట్రైనర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్బన్ సీఐ శ్రీరామ్ ను మర్యాదపూర్వంగా కలిసిన బిజెపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందులలో అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ శ్రీ రామ్ ను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగాల శశిభూషణ్ రెడ్డి, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షులు వై నవీన్ లు బుధవారం అర్బన్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలవాతో సత్కరించి, సంపూర్ణ రామాయణం గ్రంథాన్ని అందజేశారు. అనంతరం పులివెందుల పట్టణం , మండల పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలను సి.ఐ శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.పులివెందుల లో శాంతి భద్రతలు కాపాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గ్రామాల్లో ఏర్పడుతున్న సమస్యలను సమయానికి పరిష్కరించి అవి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.పులివెందుల మండల పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను చక్కదిద్దాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీరాములు, తిరుపాల్ రెడ్డి ,వాజ్పేయి , యుగంధర్ తదితరులుపాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి అభిషేకం విశేష పూజలు

## -ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకటరామిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

హరిహర సుతుడు అన్నదాన ప్రభువు అయ్యప్ప స్వామికి ప్రతి బుధవారం అభిషేకాలు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప భక్తులు హాజరుకావాలని గురుస్వామి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అయ్యప్ప స్వామికి ప్రీతిపాత్ర మైన బుధవారం పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో ఉన్న అయ్యప్ప ఆలయం లో పంచామృతాభిషేకం, విశేష పూజల అనంతరం స్వామివారు ప్రత్యేక దర్శనమిచ్చునని అదేవిధంగా సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు అల్పాహార విందు ఏర్పాటు చేయబడుతున్నాయని ఆయన తెలిపారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని అభ్యర్థించారు.

# నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ వార్షికోత్సవం

## - కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు నేడు గురువారం చక్రాయపేట మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు మారెళ్లమడక వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించను న్నట్లు తెలిపారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి చక్రాయపేట మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# గుడ్డం కోనేరు అభివృద్ధి పనులు ప్రారంభం

## -పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం గుడ్డం కోనేరు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గుడ్డం కోనేరులో ప్రతి ఏటా పట్టణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహాల నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీ. అయితే పూర్తిస్థాయిలో గుడ్డం కోనేరును అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.1.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. సంబంధిత నిధులతో పనులు ప్రారంభం కాగా మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ సంబంధిత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు గుడ్డం కోనేరు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా రూ. 1.50 కోట్లు విడుదల చేశారని తెలిపారు. తొలుత పూడికతీత పనులు ప్రారంభించడం జరిగిందని, అన్ని పనులు పూర్తయితే హిందూపురంలో అంగరంగ వైభవంగా వైభవంగా జరిగే వినాయక నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. పట్టణానికి ఈ గుడ్డం కోనేరు ఆకర్షణీయంగా కనిపించబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ. లోకేష్, ఏ.ఈ. రాజేంద్ర, ఆలయ ప్రధాన అర్చకులు గోవింద స్వామి, ఎన్.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, టీడీపీ నాయకులు రంగప్ప, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలు పెట్టిన నిప్పు... చెలరేగినమంటలు

## మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని జయమ్మ కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్ లో బుధవారం ఆకతాయిలు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ మంటలు గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు సమాచారాన్ని అందజేశారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ కు చరవాణి ద్వారా సమాచారాన్ని అందజేశారు. సమాచారం అందుకున్న ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ అండర్ గ్రౌండ్ను వెంటనే శుభ్రం చేసి ఆకతాయిలు వెళ్లకుండా గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇక్కడ వాచ్మెన్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ అండర్ గ్రౌండ్ మందుబాబులకు నిలయంగా మారిందని ఆయన అన్నారు. ఇలానే వదిలేస్తే ఆకతాయిలు చేసే అల్లర్లకు ఇంకా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు.

# చిరుత పులి సంచారం పై గ్రామ ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



ప్రజా భూమి, ఎన్ పి కుంట

మండలంలోని పెదరాంపల్లి లో చిరుత పులి సంచరిస్తుంది అనే ప్రజలు తెలపడంతో స్థానిక ఎస్సై కృష్ణమూర్తి అటవీ శాఖ అధికారులతో గ్రామంలోని ప్రజలను అప్రమత్తం చేశారు ఈ సందర్భంగా గ్రామంలో చిరుత పులి సంచరించినట్లు ఆనవాలు తెలిసినట్లయితే అటవీ శాఖ అధికారులకు తెలిపితే గ్రామస్తులకు రక్షణ కల్పిస్తారని తెలిపారు

# కమలాపురం, ముద్దనూరు రైల్వే స్టేషన్ లో మరికొన్ని రైలు నిలపాలి

## కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలి

## రైల్వే మంత్రికి వినత పత్రం అందజేసిన ఎంపీ



ప్రజాభూమి,పులివెందుల

ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే లైన్ లు ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. మరికొన్ని రైళ్లు కమలాపురం, ముద్దనూరు రైల్వే స్టేషన్స్ లో నిలుపుదల చేయాలని ఆయనను విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా కడప--బెంగుళూరు రైల్వే లైన్ లో భాగంగా ఇప్పటికే పెండ్లిమర్రి వరకు పూర్తి అయిన లైన్ను , ఇప్పుడు పెండ్లిమర్రి నుండి పుట్టపర్తి వరకు (120 కి.మీ) వయా పులివెందుల, ముదిగుబ్బ , అలాగే ముద్దనూరు--పులివెందుల (38 కి.మీ) కొత్త రైల్వే లైన్‌కు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చి త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా కమలాపురం రైల్వే స్టేషన్‌లో చెన్నై--ముంబై మెయిల్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేసే విధంగా, ముద్దనూరు రైల్వే స్టేషన్‌లోకాచిగూడ--పుదుచ్చేరి , కడప--గుంతకల్ స్పెషల్ రైలు నిలిపేవిధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఆయన స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయనకు తెలిపారు.

# సులోచనమ్మకు ఆత్మ శాంతి కలగాలి బద్వేల్ తెలుగుదేశం నాయకులు రితిష్రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మా కుటుంబ ఆప్తులు, మండల పార్టీ అధ్యక్షులు (వడ్డమాను గ్రామం) మురికూటి రాజా రెడ్డి ధర్మపత్ని సులోచనమ్మ అకస్మాత్తుగా మరణించడం అత్యంత బాధాకరం.ఈ విషయం తెలిసిన వెంటనే, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ తో కలిసి వడ్డమాను గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకుని, సులోచనమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం రాజా రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని చెబుతూ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించారు.



# పని ఒత్తిడి ఎక్కువైంది

## బి ఎల్ ఓ ల డ్యూటీ నుండి మినహాయించండి

## ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగులు



ప్రజాభూమి,పులివెందుల

మాకు పని ఒత్తిడి ఎక్కువైంది అంటూ పలుమార్లు అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయిందని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎన్జీవోస్ పులివెందుల తాలూకా అధ్యక్షుడు గజ్జల జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ డి ఓ చిన్నయ్యను బుధవారం ఆయన కార్యాల యంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమా జాబ్ చార్ట్ తో పాటు అదనంగా ఇంటింటికి తిరుగుతూ వివిధ రకాల సర్వేలు పూర్తి చేస్తూన్నాము అని వారన్నా రు .పని ఒత్తిడి ఎక్కువగా ఉంది అంటూ పలు మార్లు విలపించిన ప్రయోజనం లేకుండా పోయింది వారు వాపోయారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగులమైన మేము చాలామంది బి.ఎల్వో.లు గా పనిచేస్తున్నాము అన్నారు. ఇప్పటికే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేయాలంటూ ఉదయాన్నే ఏడు గంటలకు ఫీల్డ్ లో ఉండాలని, లేట్ అవర్స్ లో కూడా పనిచేయాలని, ఫోటో లు అప్లోడ్ చెయ్యాలని, ఉన్నతాధికారులు ఎవరికి సెలవులు లేవు అంటూ, రోజు వివిధ మధ్యమాల ద్వారా తెలియపరుస్తుండడంతో ఒత్తిడికి గురి అవుతున్నాము అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఓటర్ల మ్యాపింగ్ అంటూ ఇంటి ఇంటికి తిరిగి మ్యాపింగ్ పూర్తి చేసాము అన్నారు . గత కొద్ది కాలంగా కొత్తగా ప్రారంభం అయిన మిస్సింగ్ డేటాను కూడా ఎంటర్ చేస్తున్నాము అన్నారు.ఇదే సమయంలో ఇటీవలే పూర్తి చేసిన టువంటి మ్యాపింగ్ ను పర్సంటేజ్ తక్కువగా ఉంది, పెంచవలెనని బి.ఎల్వో.లకు ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీ చేశారు అన్నారు. ఒకవైపు సర్వేల టార్గెట్లు పూర్తి చేయలేక సతమతం అవు తున్న సమయం లో మాకుమ్మడిగా బి.ఎల్వో.లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సెక్రటరీలు అందరికీ షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఏమిటి? అని ప్రశ్నిం చారు. సచివాలయ ఉద్యోగస్తులు ఏం చేయాలో తెలియక తలలుపట్టు పట్టుకుంటున్నామన్నా రు.ఇప్పటికే స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు హౌస్ హోల్డ్ సర్వే, కౌశలం సర్వే, పీ4 సర్వే, వర్క్ ఫ్రం హోమ్ సర్వే, ఇంటర్నేషనల్ యోగ డే సర్వే,చిల్డ్రన్ విత్తౌట్ ఆధార్ సర్వే, రైస్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ సర్వే, వాట్సాప్ డోర్ టు డోర్ సర్వే, పురమిత్ర అప్ డౌన్లోడ్, అప్డేట్ ఈ కేవైసీ సర్వే లు ఇలా పలు సర్వేలు చేస్తూనే ఉన్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సచివాలయాల్లో స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు తక్కువగా ఉన్నారన్న నెపముతో వేరే సచివాలయాలకు ఇన్చార్జిలుగా అదనపు బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ ఒత్తిడి ఇలాగే కొనసాగితే మరింత ఒత్తిడికి గురిఅయి ప్రాణాలు మీదికి వచ్చే ప్రమాదం ఉంది వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున మా కుటుంబ పరిస్థితులు కూడా అర్థం చేసుకొని స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగు లు సచివాలయం ఉద్యోగస్తులకి ఈ బి.ఎల్వో.ల డ్యూటీ నుండి మినహాయించి ఇతర ప్రభుత్వ శాఖల వారికి అప్పగించాలని వారు ఆర్డిఓను కోరారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

## పేకాట స్థావరాలపై మెరుపు దాడులు

## -రూరల్ సీఐ సీతారాం రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లోని పొలాల్లో పేకాట స్థావరాలపై డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు బుధవారం రూరల్ సీఐ సీతారాంరెడ్డిమెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 40 వేల 500 నగదు ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు … ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితేఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. పల్లెలో ప్రశాంతంగా ఉండేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవా లని లేదంటే ఎంతటి వారి కైనా చట్టబద్ధమైన శిక్ష తప్పదని హెచ్చరించారు.

# అల్పాహార విందులో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ సభ్యులకు బుధవారం ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , సహచర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్పాహార విందులో పాల్గొన్న పార్లమెంటు సభ్యులను భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అందరినీ ఆప్యాయంగా పలకరించారు.

# అర్బన్ సీఐ శ్రీరామ్ ను కలిసిన యూట్యూబర్స్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ ను పులివెందుల యూట్యూబర్స్ ద్యా సర్దార్ మిత్రబృందం బుధవారం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఆయనను మర్యాదపూర్వకంగాకలిసి దృశ్యాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ చేసేటప్పుడు ప్రజలకు ఉపయోగపడే కంటెంట్ ఉన్న వీడియోలు తీయాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి మంచి వీడియోలు తీసి మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు.

# గురుకుల విద్యార్థులకు కౌశల్ బోధన కార్యక్రమం పై అవగాహన




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకు ల పాఠశాలలో జిల్లా కౌశల్ బోధ్ కార్యక్రమంలో భాగంగా 6,7 , 8 తరగతుల విద్యార్థులకు ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ శ్రీనివా సరెడ్డి , అన్నా రెడ్డి వనజ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులానికి సమీపంలో ఉన్ననర్సరీలో మొక్కలు నాటడం, సంరక్షణ , నీటిపారుదల పద్ధతుల గురించి విద్యార్థు లకు తెలియజేశారు.నర్సరీలో ఉపయో గించే ఉపకరణాలు , నాటడంలో అనుసరించే పద్ధతులను వారికి వివరించారు. ఈ ఎక్స్పోజర్ విజిట్ వలన విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం పర్యావరణ అవగాహన కలుగుతుందన్నారు. కౌశల్ బోద్ ప్రోగ్రాం పై విద్యార్థులు తమ ఆనందా న్ని వ్యక్తం చేశారని ఆయన అన్నారు. అంతకు ముందుగా వారు ట్రాలీ కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 12

గురువారం 12, మార్చి 2026

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.లి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ నేతృత్వంలో 14వ రోజు ప్రజా చైతన్య పాదయాత్ర పాలకొల్లు పట్టణం లో వీధి వీధి నా తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఇళ్ళ స్థలాలు కానీ టిడ్కో గృహాలు గాని ఇవ్వడం లేదని పాదయాత్ర బృందం వద్ద ప్రజలు వాపోయారు. వైద్యం నిమిత్తం ఆసుపత్రులకు వెళితే ఈ జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ అంటే అమరావతి, పోలవరం అంటున్నారని కానీ అమ్మకం, పంపకంలా మారిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం చేయడం, జీవో తీసుకురావడం అన్యాయమైన విషయమని అయన తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఈ వైద్య కళాశాలల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని, ఇంకొంచెం ఖర్చు పెడితే వైద్య కళాశాలల నిర్మాణం పూర్తి అవుతాయని, ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, ప్రజా వైద్యం అందుబాటులోకి వస్తుందని ఇటువంటి తరుణంలో ఈ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం అంటే వైద్య విద్యాన్ని సామాన్యులకు, పేదలకు, ప్రతిభ గల వారికి దూరం చేయడమే అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ప్రక్కనేమో వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని, మరికొన్ని కోట్లు ఖర్చు పెడితే ఈ నిర్మాణాలు పూర్తవుతాయని ఇటువంటి దశలో పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు ఆయన వాపోయారు. పిపిపి అంటే ప్రజాధనాన్ని వందల కోట్ల రూపాయల్ని ప్రైవేట్ వ్యక్తులకు, ప్రైవేట్ సంస్థలకు, పందేరం పెట్టడం అవుతుందని ఆయన అన్నారు. దీనివలన రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని, వైద్య విద్య సామాన్యులకు దూరం అవుతుందని, వైద్యం కూడా సామాన్యులకు, పేద ప్రజలకు, దూరం అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వైద్య విద్య కళాశాలలను ప్రభుత్వమే పూర్తిచేసి ప్రభుత్వం ఆధీనంలో కొనసాగాలని ఆయన కోరారు. అలాగే ఈ రోజున ప్రభుత్వాసుపత్రి వైద్యులు సమ్మె చేస్తున్నారని వారి న్యాయమైన కోరికలు సమస్యలు పరిష్కరించి వారి డిమాండ్స్ నెరవేర్చి సమ్మె విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు ఈ రోజున సమ్మె చేస్తున్నామని చెప్తున్నారు. వందల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని ఆ బకాయిలు వెంటనే చెల్లించి ఆరోగ్యశ్రీ అందరికీ అందేలా చేయాలని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి అన్ని చికిత్సలు, అన్ని వైద్యాలు తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలకు అందేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వైద్య విద్య కళాశాలల ప్రైవేటీకరణ ను ఉపసంహరించుకోవాలని, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, సూర్నీడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు

## సదస్సులో పాల్గొన్న కలెక్టర్ కె. వెట్రీ సెల్వి



**ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర మంత్రులతో బుధవారం నుండి రెండురోజుల పాటు జరగనున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో మొదటిరోజు బుధవారం సదస్సులో పాల్గొన్న ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి. కలెక్టర్ల సమావేశానికి హాజరైన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు. మొదటి రోజు కలెక్టర్ల సమావేశం లో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.

# కాజులూరు విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు




**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

జాతీయస్థాయి సైన్స్ దినోత్సవం సందర్భంగా కాజులూరు విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ. పి. ఎస్. పి. క్వార్టర్స్ కాకినాడ నందు జరిగిన పోటీలలో పి. ఎమ్. జిల్లా ఉన్నత పాఠశాల కాజులూరు నుండి సైంటిస్ట్ మోనో యాక్షన్ విభాగం నుండి ప్రథమ స్థానంలో బేబీ జాహ్నవి, పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో జెస్సీ ప్రథమ స్థానంలోనూ బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవడంతో పాటు శాస్త్రీయ వైఖరులు పెంపొందించుకోవాలి పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్ చింతా నారాయణ మూర్తిని, విజేతలను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంట పాటి పద్దరాజు, కమిటీ సభ్యులు మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్‌లు పాఠ శాల స్టాఫ్ సెక్రటరీ హరినాథ్ సైన్స్ ఉపా ధ్యాయులు సత్యప్రసాద్, సుజాత, రాజ రాజే శ్వరి, గీతా కృష్ణవేణి సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీకామేశ్వరి, శ్రీనివాసరావు, బాషా అభినందించారు.

# శిరంగుకు రమణారావు పరామర్శ



**ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భీమనపల్లి పంచాయతీ సూదాపాలెం కు చెందిన మాజీ సర్పంచ్,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మాజీ సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజు (బాబు)ను బుధవారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకుని వైసిపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,మాజీ ఎం పి పి శిరంగు సత్తిరాజు,మాజీ సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, నాయకులు పందిరి సుబ్బరాజు, పరమట రాజశేఖర్, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, దంగేటి సుబ్బు పాల్గొన్నారు.

# 15న అంబాజీపేటలో ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం




**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కళలు కోసం కృషి చేస్తున్న అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, చైతన్య సారస్వత పరిషత్, కోనసీమ రచయితల సంఘం, శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ ఆదివారం అంబాజీపేటలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7:00 వరకు ఉగాది 165 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం, ఉగాది సాహితీ పురస్కారాల ప్రధానం సభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేటలోని ఎర్ర ప్రగడ సూర్యప్రకాష్‌రావు కళ్యాణమండపంలో జరుగుతున్న నేపథ్యంలో వైద్య కళాశాలలో కార్యక్రమా నికి సంబంధించిన బ్రోచర్ ను ఛాన్సలర్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, పూర్వపు శాసనమండలి సభ్యులు కిమ్స్ వైద్య కళాశాల అధినేత అభినవ శ్రీకృష్ణదేవరా యలు కే వి వి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. తెలుగు సాహిత్య, కళా, నాటక రంగాలకు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేస్తున్న సేవలను చైతన్య రాజు అభినందిస్తూ కత్తి మండ ప్రతాప్ ను సన్మానించారు. జిల్లా స్థాయిలో నిరంతరం సాహితీ కార్యక్రమాలు చేస్తున్న జిల్లా శ్రీ శ్రీ కళావేదిక కన్వీనర్ బి వి.వి. సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహ మూర్తి సేవల ను ఆయన ప్రశంసించారు.

# అంగన్వాడి పిల్లలకు అస్వస్థత

- అస్వస్థతకు గురైన ఐదుగురు పిల్లలు
- వాంతులు, విరేచనాలతో కోతులగుట్ట ప్రభుత్వ హాస్పటల్లో చేరిక.
- ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం తరలింపు







**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

అంగన్వాడి సెంటర్లోనీ పిల్లలు కలుషిత ఆహారం తినీ పిల్లలు తీవ్ర అస్వస్థకు గురైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నూతిగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లోనీ పిల్లలకు వాంతులు, విరేచనాలు అవటంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల కథనం ప్రకారం సోమవారం ఉదయం గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి పిల్లలను రోజులాగే పంపామని, అంగన్వాడి సెంటర్ నుంచి ఇంటికి వచ్చిన తరువాత రాత్రి తమ పిల్లలకు వాంతులు విరోచనాలు అయ్యాయని, ఉదయం స్తానిక ఆశా వర్కర్ విషయం తెలుసుకొని అంబులెన్స్ కి ఫోన్ చేయటంతో, బాధితులు కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలలో పిల్లలను చేర్చారు. అస్వస్థకు గురైన సన్యాసి తేజష్, సన్యాసి నవనీత, తుర్రం రవితేజ, ముట్టుమ్ రోహిత్, కుంజా వర్షినిలు చికిత్స వైద్యశాలలో పొందుతున్నారు. వీరిలో తుర్రం రవితేజ, సన్యాసి తేజష్, సన్యాసి నవనీత ల పరిస్తితి విషమంగా ఉండటంతో వైద్యులు బుధవారం మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలం తరలించారు. ఈ విషయమై డాక్టర్ మహేష్ ను వివరణ కోరగా మా వైద్యశాలకు వాంతులు విరోచనాలతో బాధపడుతూ నూతిగూడెం గ్రామానికి చెందిన ఐదుగురు పిల్లలను హాస్పటల్ కి తీసుకు వచ్చారని, వారికి వైద్యం అందిస్తున్నామని, వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం తరలించామని, మిగతా ఇద్దరి పిల్లల పరిస్థితి నిలకడగా ఉన్నదని, గురువారం వారిని డిశ్చార్జి చేయనున్నామని, వీరి అస్వస్థతకు ముఖ్యకారణం ఫుడ్ పాయిజన్ అయి ఉండవచ్చని డాక్టర్ మహేష్ తెలిపారు.


# చిన్నారులు అస్వస్థతకు గురైన సంఘటనపై లీలా కృష్ణ తీవ్ర ఆగ్రహం



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

మండలంలోని నూతి గూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో కల్తీ పాలు, నిల్వ గుడ్లు తిని చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటనపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండి మేని లీలకృష్ణ నాగేంద్ర ప్రసాద్ బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను అధికారులు వెంటనే తనిఖీ చేసి, పిల్లలకు అందించే పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాల నాణ్యతను కఠినంగా పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. గడువు తీరిన పాలు లేదా నిల్వ గుడ్లు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన కల్తీ పాల ఘటనను గుర్తు చేస్తూ, అలాంటి సంఘటనల తర్వాత కూడా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించకపోవడం బాధాకరమని అన్నారు. పిల్లల ఆరోగ్యంతో నిర్లక్ష్యం చేయడాన్ని ఏమాత్రం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మరోసారి ఏపీ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా గాంధీబాబు



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గాంధీబాబును మరోసారి రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఏపీ ఎస్ సి పి సి ఆర్ ) సభ్యుడిగా నియమించింది. 2017 నుంచి 2022 వరకు సభ్యుడిగా బాలల హక్కుల చట్టాల ప్రకారం అనేక సున్నితమైన కేసులను రాజీలేకుండా పరిష్కరించిన గాంధీబాబు, అనుభవం బాలల సంరక్షణలో మరింత శక్తిమంతమైన చర్యలకు ఉపయోగ పడుతుంది అని ప్రశంసిస్తున్నారు. గాంధీబాబు గత పీరియడ్‌లో హక్కుల ఉల్లంఘనల సంబంధిత అనేక కేసులకు న్యాయం జరిగేలా కృషిచేశారు. ఈ కొత్త నియామకం బాలల అభివృద్ధి కార్యక్రమాల్లో మరో ముందుడుగుగా మారుతుందని, "గాంధీబాబు వంటి అనుభవజ్ఞులైన వ్యక్తి మళ్లీ సభ్యుడిగా వచ్చినందుకు బాలల హక్కుల రక్షణలో మరింత ముందడుగు అని అన్నారు. గాంధీ బాబు తన ప్రసంగంలో "బాలల హక్కులు రక్షించడం మాత్రమే కాక, వారి భవిష్యత్తును నిర్మించడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు.

# అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శించిన టీడీపీ నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

మండలం నూతిగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలోనీ ఐదుగురు అస్వస్థకు గురైన పిల్లలను కూనవరం మండలంలోని కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్‌కుమార్, తహసిల్దార్ వై సరస్వతి, ఎస్ఐ సంతోష్‌కుమార్, ఎంపీడీవో ఇమాన్యుల్, సీడీపీఓ తదితరులు పరామర్శించారు. అలాగే పిల్లల ఆరోగ్య పరిస్థితి ఎలావుందని డాక్టర్ మహేష్ ను అడిగి తెలుసుకున్నారు.

# ఉపవాస భక్తులకు ఆత్మీయ ఇఫ్తార్ విందు

## – సేవలో ఎస్సై శుభ శేఖర్



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు పల్లగాని నాగబాబు – కల్పన దంపతులు ఆత్మీయంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సై శుభ శేఖర్ స్వయంగా ఉపవాస భక్తులకు వడ్డించి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందు అనేది రంజాన్ ఉపవాసాన్ని సాయంత్రం సూర్యాస్తమయం తరువాత ముగించుకునే పవిత్ర సందర్భమని తెలిపారు. ఈ విందు ద్వారా ముస్లింలు పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పంచుకుంటారని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎస్సై శుభ శేఖర్ పేర్కొన్నారు.

# 17న ఆర్డీవో మమ్మీ బాధ్యతలు



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా పి ఎ సి సమగ్ర శిక్ష , రామచంద్రపురం ఆర్డీవో (ఇంచార్జి)జి.మమ్మీ ని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నాటికి పుర పాలక సంఘం కౌన్సిల్ ఐదేళ్ల కాల పరిమితి ముగుస్తుంది. ఈ నేపధ్యంలో ఆయా పురపాలక సంఘాలకు ప్రత్యేకఅధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామచంద్రపురం పురపాలక సంఘం చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవితోపాటు కౌన్సిల్ పదవి కాలం ఈ నెల 17 మంగళవారంతో ముగుస్తుంది. దీంతో కౌన్సిల్ సభ్యులను, చైర్ పర్సన్, వైస్ చైర్మన్,కో ఆప్షన్ సభ్యులు లను ఘనంగా సత్కరించి వీడ్కోలు చెప్పనున్నారు. 17 వ తేదిన కౌన్సిల్ బాధ్యత పూర్తిగా ప్రత్యేక అధికారి చేతిలోకి వెళ్ళనుంది. దీంతో మునిసిపల్ ప్రత్యేక అధికారిగా జి.మమ్మీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# నిండు శోకంతో ఇమామ్ అలీ 1407వ వర్ధంతి



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

షియా ముస్లింల ఆరాధ్య దైవ దూత మహమ్మద్ ప్రవక్త అల్లుడైన హజరత్ ఇమామ్ అలీ వర్ధంతి వేడుకలను అమలాపురం 12 వ వార్డు ముజాఫర్ సందులో గల ఆస్థానే అబ్బాసియ పీర్ల పంజా లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిండు శోకంతో జరిగాయి. వర్ధంతి రోజైన బుధవారం ప్రత్యేక ప్రార్థనల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుండి మహిళలు, వృద్ధులు, పిల్లలు,పెద్దలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంజాలో వర్ధంతి విశిష్టతను ఒరిస్సా మత గురువు మహమ్మద్ హైదర్ అలీ వివరించారు. క్రీ.శ 661లో అలి నమాజు (ప్రార్థన)లో ఉండగా అబ్దుల్ రహ్మాన్ బిన్ ముల్జిం అనే క్రూరుడు యుద్ధ ఖడ్గంతో శిరస్సును గాయపర చడంతో రంజాన్ నెల 21 వ రోజున అలి స్వర్గస్తులైన రోజును పురస్కరించుకుని ముస్లిం భక్తులు అందరూ ఆస్థానే అబ్బాసియా పంజాకు చేరుకుని కఠోర ఉపవాసాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలను మసీదు అధ్యక్షులు కర్రార్ హుస్సేన్ నిర్వహించారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి కఠోర ఉపవాస దీక్షను విరమింపజేసి ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రపంచ శాంతి, ప్రజలంతా ఆర్థికంగా, భౌతికంగా బలపడాలని, ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ఎంపీ కేశినేని చిన్నిని విమర్శించే స్థాయి దేవినేని అవినాష్ కి లేదు

ఎంపీపై అవినాష్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పిళ్ళా శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్నిని విమర్శించే స్థాయి వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కు లేదని, అవినాష్ ఆ విషయాన్ని అర్థం చేసుకుని మాట్లాడాలని తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. బుధవారం గొల్లపాలెం గట్టు వద్ద ఉన్న తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీ కేశినేని చిన్ని అవినీతిపరుడని, మట్టి రేషన్ మాఫియాలను పెంచి పోషిస్తున్నాడని అర్థంపర్థం లేకుండా ఆరోపణలు చేస్తున్న దేవినేని అవినాష్ ముందు నీ కుటుంబం పై ఉన్న మచ్చ చూసుకో అంటూ ఘాటుగా ధ్వజమెత్తారు. విజయవాడ ఎంపీగా తొలిసారి పోటీ చేసిన కేశినేని చిన్ని 2 లక్షల 82 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారని, దేవినేని అవినాష్ పోటీ చేసిన మూడుసార్లు ఓడిపోయారని, ఈ విషయాన్ని దేవినేని అవినాష్ గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు. గతంలో దేవాలయం వంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి, మాజీ కార్పొరేటర్ పై దాడి చేసి కన్ను పోగొట్టింది, అలాగే తెలుగుదేశం నాయకులు పట్టాభి ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేసింది నీ మనుషులు కాదా, ఈ సంఘటనలతో రౌడీయిజం ఎవరిదో తెలియడం లేదా అంటూ దేవినేని అవినాష్ ను నిలదీశారు. గతంలో వైసిపి ప్రభుత్వం హయాంలో కాకినాడ పోర్ట్ లో నాటి వైసిపి నేత ద్వారంపూడి కి సంబంధించిన వేలాది టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నారని , అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసిపి పార్టీ అని పిళ్ళా శ్రీనివాస్ విమర్శించారు. కోట్లాది రూపాయల తన సొంత ధనాన్ని ప్రజల కోసం ఖర్చు పెడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్ ను విమర్శించే అర్హత, స్థాయి అవినాష్ కు లేవని ధ్వజమెత్తారు. ఇలాగే అర్థం పర్థం లేని అవినీతి ఆరోపణలు చేసుకుంటూ వెళ్తే అవినాష్ కు ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇటీవల నెమలి దేవస్థానంలో ఎంపీ కేశినేని శివనాథ్ చేతిలో నుంచి దేవునికి సమర్పించే పట్టు వస్త్రాలను లాక్కున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికి పూడి శ్రీనివాసరావు వ్యవహార శైలి సరి కాదని పిళ్ళా శ్రీనివాస్ ఖండించారు. తనకు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతుల్ని ఇబ్బందులపాలు చేస్తే రెవెన్యూ కార్యాలయం ముట్టడిస్తాం

మాజీ మంత్రి పేర్ని నాని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :

రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తే రెవెన్యూ కార్యాలయాల్ని ముట్టడిస్తామని మాజీ మంత్రి పేర్ని నాని హెచ్చరించారు. నగరంలోని వైస్సార్సీపీ కార్యాలయం లో బుధవారం పేర్ని నాని మీడియా సమావేశంలో మాట్లాడుతూమచిలీపట్నం లో రెండు రెవిన్యూ మండలాలు ఉన్నాయనిమచిలీపట్నం రూరల్ గ్రామాలలో అనాదిగా వివిధ రకాల పంటలు, ఆక్వా సా గు చేసే విధానం కొనసాగుతోందన్నారు. గడచిన మూడు నాలుగు నెలలుగా మచిలీపట్నం దక్షిణ మండలం లో మంత్రి కొల్లు రవీంద్ర,ఇద్దరు టీడీపీ నాయకులు ద్వారా చెరువుల సాగుకి ఎకరానికి ఇంత అని రేటు నిర్ణయించి రైతుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతు సంక్షేమానికి తాను ఎంత దూరమైనా వెళ్తానన్నారు.కూటమి ప్రభుత్వం ద్వారా త్వరలో సోలార్ కేంద్రం ఏర్పాటు అవుతోందని, ఆక్వా రైతుల సాగుకు ఆటంకాలు కల్గిస్తున్నారన్నారు.వారి సమస్య పరిష్కారానికి ఆక్వా రైతులు, మంత్రి రవీంద్రని కలవగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని ఆక్వా సాగుకు అవకాశం లేదనడం విడ్డూరంగా ఉందన్నారు.ఆక్వా చెరువుల రిపేర్ నిమిత్తం రైతులు పనులు చేసుకుంటుంటే ప్రభుత్వ అధికారులు వచ్చి పనులని అర్థం తరంగా ఆపడం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నించారు.సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే ఆలోచనే ఉంటే జిల్లా కలెక్టర్ స్పందించాలి కానీ టీడీపీ నాయకులు అడ్డుపడటం విడ్డురంగా ఉందని నాని అన్నారు.సుమారు 700 నుంచి 800 ఎకరాలలో నిర్మించే సోలార్ ప్లాంట్ నిర్మాణం గూర్చి జిల్లా కలెక్టర్ అధికారికంగా ఎందుకు తెలియజేయలేదన్నారు.రైతుల కష్టాలను తీర్చాల్సిన రెవిన్యూ అధికారులు వారిని పట్టించుకోకుండా ఉంటే ఎలా? అన్నారు.చిన్న సన్నకారు రైతులను ఇబ్బంది పెట్టె ఆలోచన విధానం మార్చుకోవాలన్నారు .చెరువులను రిపేర్ చెయ్యనివ్వరు? కొత్తవి తవ్వనివ్వరు? ఆక్వా రైతుల కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని పేర్ని నాని ప్రశ్నించారు.రెవిన్యూ యంత్రాంగం, రాజకీయ నాయకులకు వంత పాడే పనులు చేస్తే ప్రజలు ఎవ్వరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు.ఇప్పటికైనా రైతాంగ సమస్యలు విని అధికారులు రూరల్ ప్రాంత రైతులకు న్యాయం చేయాలన్నారు.ఇదే విధానం కొనసాగితే రైతులతో కలిసి రెవిన్యూ కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు .అవసరం అయితే రైతులతో కలిసి జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని నాని హెచ్చరించారు.

## చలివేంద్ర ఏర్పాటు అభినందనీయం.!

ఆర్టీసీ డిపో మేనేజర్, టీ .పెద్దిరాజు.

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :



ఎండల తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో బస్టాండ్ సమీపంలో బుధవారం చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ టి .పెద్దిరాజు అన్నారు చలివేంద్రకేంద్రం ప్రారంభోత్సవాని కిముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దిరాజు మాట్లాడుతూఈ చలివేంద్రం దాహార్తులు అందరికీ వేసవిలో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.శ్రీశైలం మురాల రామాంజనేయులు జ్ఞాపకార్థం వారి స్నేహితులు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం అన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ముందుకు వచ్చి నగరంలో ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా కృషి చేయాలని కోరారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూచలివేంద్రం దానం సేవాభావానికి ప్రతీక గా నిలుస్తుందన్నారు.దాహంతో ఉన్నవారికి నీరు ఇవ్వడం గొప్ప పుణ్యమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమం, ప్రతి ఒక్కరూ పాల్గొంటె సమాజంలో మానవత్వం పెంపొందుతుందన్నారు.గంజాల రవికుమార్, చంద్రశేఖర్, తాత దుర్గారావు, శ్యాం కుమార్,మురాల కాళీ వరప్రసాద్, కోమటి వెంకటేశ్వరరావు,హస్సు, పందిరినాథ్ లు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను విమర్శించే నైతిక అర్హత దేవినేని అవినాష్‌కు లేదు

టీ ఎన్ టీ యూ సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



అత్యంత ప్రజాదరణతో 2.80లక్షల ఓట్లకు పైగా మెజార్టీతో విజయవాడ పార్లమెంటు సభ్యునిగా గెలిచిన ప్రజా నాయకులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ అన్నారు. అటువంటి నాయకుడు ఎంపీ కేశినేని శివనాథ్ గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ పేటీఎం బ్యాచ్ నాయకుడు దేవినేని అవినాష్‌కు లేదన్నారు. పరుచూరి ప్రసాద్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఎంపీ కేశినేని శివనాథ్‌పై అవినాష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. విజయవాడ నగరంలో దౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలకు పేర్గాంచిన కుటుంబం దేవినేని అవినాష్ కుటుంబమన్నారు. దోచుకోడానికి , దాచుకోడానికి రాజకీయ భిక్ష పెట్టిన టిడిపిని వదిలి వైసీపీలో చేరిన అవినాష్ వైసీపీ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో చేయని అవినీతి లేదన్నారు. మట్టి తరలింపు మొదలుకుని సెటిల్‌మెంట్లు వరకు తన కార్యాలయాన్ని అడ్డాగా మార్చుకున్నారు. ఏలూరు రోడ్డులో ఎన్ని స్థలాలు దేవినేని అవినాష్ కుటుంబం కబ్జా చేసిందో విజయవాడ వాసులందరికీ తెలుసు అని, దేవినేని అవినాష్ కుటుంబం రౌడీయిజానికి భయపడే మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేసినా అవినాష్‌ను ఒక్కసారి కూడా ప్రజలు గెలిపించలేదన్నారు. రేషన్ బియ్యం మాఫియా మొత్తం దేవినేని అవినాష్ అనుచరులేనని, వైసీపీకి చెందిన వారే అన్నారు. అవినీతి, దోపిడీలకు కేరాఫ్ మారిన అవినాష్ ప్రజా నాయకులైన ఎంపీ కేశినేని శివనాథ్‌ను విమర్శించడం సరికాదన్నారు.

తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన విజయవాడ పార్లమెంటరీ ప్రజలకు మేలు చేసేందుకు నిరంతరం తపన పడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్‌పై అవాకులు చెవాకులు పేలితే ప్రజలే సహించరన్నారు. తన స్థాయిని మరిచి దేవినేని అవినాష్ మాట్లాడుతున్నాడని, జగన్ మోహన్‌రెడ్డి మెప్పుకోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ వచ్చినప్పుడు స్వాగతం పలకడం, వెళ్లేటప్పుడు సెండాఫ్ ఇవ్వడం డిస్ప్లే, ఏర్పాట్ల గా దేవినేని అవినాష్ (డీఏ) సరిపోతాడని, ఎన్నటికీ ప్రజా నాయకుడు కాలేడన్నారు. దేవినేని అవినాష్ ఇప్పటికైనా తన తప్పులు తెలుసుకుని నోరు అదుపులో పెట్టుకుని హితవు పలికారు. లేదంటే రానున్న కాలంలో ప్రజలంతా అవినాష్‌కు, వైసీపీ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు.

# దుర్గా ఘాట్ వద్ద క్షేత్రస్థాయి పరిశీలన

భక్తుల సౌకర్యార్థం నూతన మార్గాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా, బుధవారం దుర్గా ఘాట్ ప్రాంతంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. దేవస్థానం ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఈవో సీనా నాయక్ మరియు ఈఈ-2 ఈ ఈ రమాదేవి సంయుక్తంగా ఈ తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు ఘాట్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు ఘాట్‌కు చేరుకోవడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న సబ్‌వేలు సబ్‌వే. మరియు నూతనంగా నిర్మించతలపెట్టిన మార్గాలను కొత్త మార్గాలు.ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రణాళికలు రూపొందించారు.నూతన మార్గాల ఏర్పాటు: భక్తుల రద్దీ పెరిగినప్పుడు తొక్కిసలాట జరగకుండా, సులభంగా ఘాట్‌కు చేరుకోవడానికి మరియు తిరిగి వెళ్లడానికి కొత్త మార్గాలను సిద్ధం చేయడం.సబ్‌వేల వినియోగం: ఇప్పటికే ఉన్న సబ్‌వేలను మరింత మెరుగుపరిచి, వాటి ద్వారా భక్తుల రాకపోకలను సులభతరం చేయడం.మెరుగైన వసతులు: స్నానఘట్టాల వద్ద భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలు, రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించడం.భవిష్యత్తులో వచ్చే భారీ సంఖ్యలోని భక్తులను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా అసౌకర్యం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన ఈ మార్పులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయ రహస్యం

యూపీఎస్సీ సివిల్స్‌లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షిత

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల ఫలితాల్లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షితను బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని చిట్టినగర్ కొత్తపేటలో ఉన్న ఆమె స్వగృహంలో పలువురు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. హర్షిత తండ్రి పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజల సమస్యలను సమీపంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్న విధానం చిన్ననాటి నుంచే తనపై ప్రభావం చూపిందన్నారు. ఎంతో మంది తమ కష్టాలు చెప్పుకుంటూ తన తండ్రిని ఆశ్రయించే సందర్భాలు చూసినప్పుడు తాను కూడా సమాజానికి సేవ చేయాలనే సంకల్పం పెరిగిందని చెప్పారు. ఆ ఆలోచనతోనే బీటెక్ చదువుతున్న సమయంలో సివిల్ సర్వీసులను లక్ష్యంగా పెట్టుకుని కృషి చేసి ఈ విజయాన్ని సాధించానన్నారు. హర్షిత తండ్రి విజయవాడ ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న సుధాకర్ అన్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రముఖ రచయిత, ఏపీజే ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అన్నవరపు బ్రహ్మయ్య, ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,రచయిత యేమినేని వెంకట రమణ, యాత్ర లోకం మాసపత్రిక సంపాదకులు తాళ్లూరి అనిల్ కుమార్, వసంత ప్రభ దినపత్రిక సంపాదకులు వసంత్ తదితరులు హర్షితతో పాటు ఆమె మాతృమూర్తిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## విజయకీలాద్రి ఆలయంలో దేశంలోనే ఎత్తయిన ఉక్కు తలుపులు ఏర్పాటు చేసిన ఆక్సెస్ టఫ్ డోర్స్' సంస్థ

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :



విజయవాడ సమీపంలోని విజయకీలాద్రిపై ఉన్న శ్రీ విఘ్నవిమోచక హనుమాన్ ఆలయంలో దేశంలోనే ఎత్తయిన ఉక్కు తలుపులు ఏర్పాటు చేశారు. సుమారు 40 అడుగుల ఎత్తుతో రూపొందించిన ఈ భారీ తలుపులను హైదరాబాద్‌కు చెందిన 'ఆక్సెస్ టఫ్ డోర్స్' సంస్థ ఇంజినీరింగ్ చేసి తయారు చేసింది. దాదాపు 1.4 టన్నుల బలమైన నిర్మాణ ఉక్కుతో ఈ తలుపులను నిర్మించారు. రెండు వైపులా స్లైడ్ అయ్యే డబుల్ షట్టర్ వ్యవస్థతో పాటు రిమోట్ కంట్రోల్ ఆటోమేషన్ సాంకేతికతను ఇందులో అమర్చారు. దీని వల్ల భారీ పరిమాణంలో ఉన్నప్పటికీ తలుపులు సులభంగా మరియు సురక్షితంగా తెరుచుకునేలా రూపొందించారు.కృష్ణా నది తీరాన ఉన్న విజయకీలాద్రిపై జరుగుతున్న పూజ్య త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలోని మహా ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాలలో భాగంగా ఈ తలుపులను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.ఈ తలుపులను



హైదరాబాద్‌లో రూపకల్పన చేసి తయారు చేసి, అనంతరం విజయకీలాద్రికి తరలించి ఆలయంలో అమర్చారు. ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యంతో పాటు సంప్రదాయ ఆలయ నిర్మాణ శైలిని సమన్వయం చేస్తూ ఈ తలుపులను రూపొందించారు.ఈ ప్రాజెక్టును ఆక్సెస్ టఫ్ డోర్స్ సంస్థ సీఈఓ శారీఖ్ అబ్దుల్ నాయకత్వంలో అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,త్రిదండి చిన్న జీయర్ స్వామి ఈ బాధ్యతను మాకు అప్పగించినప్పుడు, అది దేవుడికి సేవ చేసే అరుదైన అవకాశంగా భావించాం. ఇంత భారీ తలుపులను నిర్మించడం మా బృందానికి ఇంజినీరింగ్ పరంగా గొప్ప విజయంగా, ఆధ్యాత్మికంగా గౌరవంగా నిలిచింది" అని తెలిపారు.ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తికావడానికి సహకరించిన మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు మరియు ఆలయ నిర్వాహకులకు శారీఖ్ అబ్దుల్ కృతజ్ఞతలు తెలిపారు.ఆక్సెస్ టఫ్ డోర్స్ గురించిఆక్సెస్ టఫ్ డోర్స్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక తయారీ సంస్థ. ఇది ఉక్కు తలుపులు, మెటల్ తలుపులు, కిటికీలు, పార్టిషన్లు మరియు పోర్టబుల్ కేబిన్లు వంటి ఉత్పత్తులను నివాస, వాణిజ్య మరియు పారిశ్రామిక అవసరాల కోసం తయారు చేస్తుంది.ఈ సంస్థ 2006లో స్థాపించబడింది. దేశవ్యాప్తంగా మరియు విదేశాల్లోని వినియోగదారులకు సేవలు అందిస్తోంది. సెక్యూరిటీ స్టీల్ తలుపులు, ఫైర్ రేటెడ్ తలుపులు, అల్యూమినియం కిటికీలు, మెటల్ కిటికీలు వంటి ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో తయారు చేస్తుంది. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక డిజైన్ పరిష్కారాలు, ప్రొఫెషనల్ ఇన్‌స్టాలేషన్ సేవలు అందించడం ఈ సంస్థ ప్రత్యేకత. టోల్ ఫ్రీ నంబర్: 07075734476.

## స్వర్గపురిలో మరమ్మతులన్నీ త్వరగా పరిష్కరించాలి

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



స్వర్గపురిలో మరమ్మతులన్నీ త్వరగా పరిష్కరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక, రాణి గారి తోట ప్రాంతాలన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని స్వర్గపురి అన్నిటి లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, అక్కడ ఎటువంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించి అన్ని వసతులు పూర్తి స్థాయిలో కల్పించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణలంక నేతాజీ బ్రిడ్జి వద్ద ఉన్న వర్టికల్ గార్డెను అభివృద్ధి చేయాలని, అందంగా ఉంచుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఉన్నారు. ఏపీఎస్ఆర్ఎం అన్న క్యాంటీన్ పరిశీలించి అన్న క్యాంటీన్లో ఎటువంటి సమస్య ఉండరాదని నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, పాల్గొన్నారు.

## వ్యాయామం సర్వరోగనివారిణి

- కెయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాంబాబు
- వర్సిటీ తైక్వాండో జట్టు ఎంపిక



ప్రజా భూమి ప్రతినిధి మచిలీపట్నం:

నేటి కాలమాన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కనీసం అర్ధగంట వ్యాయామం చేయడం అవసరమని, అలా చేయకపోతే ఎన్ని లక్షలు ఉన్నా ఎవరు కాపాడలేరని కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియం లో అంతర్ విశ్వవిద్యాలయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు, కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులే నిజమైన ఆరోగ్యవంతులు అని, వారిని చూసి తమ జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. తదుపరి కృష్ణా విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.గోపి, తైక్వాండో రిఫరీ లు, పలు కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆచూకీ తెలిస్తే వన్ టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



గుర్తు తెలియని వ్యక్తికి 52 సంవత్సరంల వయసు కలదు ఇతను ఏడో తారీఖు మూడో నెల 26 సంవత్సరమున ఉదయం 5 గంటల సమయంలో వన్ టౌన్ లోని పూల దుకాణాలు కు వెళ్లే దారిలో పడి మూర్ఛ వచ్చిన వాని వలె కొట్టుకొనుచుండగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్ గమనించి 108 కి చెప్పగా 108 లో న్యూ జిజిహెచ్ కి తీసుకెళ్లి వైద్యం పొందుతూ 9 3 26 ఉదయా ఏడున్నర గంటల సమయంలో మృతి చెందినట్టుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చినారు సదరు వ్యక్తి వివరాలు తెలియనందున ఎవరికైనా తెలిసినట్లయితే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేయగలరు.

## ఐతవరంలో స్పృహ కోల్పోయిన వ్యక్తి ..విజయవాడ ఆస్పత్రిలో మృతి

మృతదేహాన్ని గుర్తుపట్టి వ్యక్తికి తెలిసిన వివరాలు ఉంటే నందిగామ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరు

నందిగామ ప్రజాభూమి



నందిగామ మండలం ఐతవరం గ్రామంలో 60 సంవత్సరాల గల ఒక వ్యక్తి మూడు నెలలుగా ఐతవరం గ్రామంలో భిక్షాటన చేస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. సదరు వ్యక్తి జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఐతవరం గ్రామం రోడ్డు పక్కన 9 /3 /2026 తెల్లవారుజామున రోడ్డు పక్కన స్పృహ కోల్పోయి ఉండగా గ్రామస్తులు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపగా మంగళవారం ఉదయం 9 గంటల 45 నిమిషాలకు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.దీనిపై నందిగామ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.సీఐ వైవిల్ నాయుడు మాట్లాడుతూ సదరు వ్యక్తికి సంబంధించిన వివరాలు మగ వ్యక్తి 60 సంవత్సరాలు ఉంటాయని, ఎత్తు 5 అడుగుల మూడు అంగుళాలు ఉంటారని, వైట్ కలర్ గళ్ళ లుంగి ధరించారని, దయచేసి సదరు వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే నందిగాం పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.

## గ్యాస్ కొరత అని ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మిక తనిఖీ చేసిన పశ్చిమ ఎమ్మార్వో రిబ్కా రాణి

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పశ్చిమ మండలం పరిధి లో గ్యాస్ ఏజెన్సీ లను విజయవాడ పశ్చిమ తహసిల్దార్ రిబ్కా రాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల కొంతమంది గ్యాస్ కొరత ఉందని ప్రచారం చేసే ప్రయత్నం నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలో ఏ మేరకు గ్యాస్ నిల్వ ఉన్నదని అందుకు సంబంధించిన రిజిస్టర్ వివరాలు పూర్తిస్థాయిలో పశ్చిమ తహసీల్దార్ డి. రిబ్కా రాణి తనిఖీలు చేసి వివరాలు సేకరించారు. విజయవాడ పశ్చిమ తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది తమ ప్రాంత పరిధిలోని భవానీపురం కన్నమ్మ గోపాల కృష్ణా గ్యాస్ ఏజెన్సీ , విద్యాధర పురం లో భవాని గ్యాస్ ఏజెన్సీ లని తనిఖీ చెసారు.డోమెస్టిక్, కమర్షియల్ ఆన్లైన్ స్టాక్ రిపోర్ట్స్ వెరిఫై చేశారు.గ్యాస్ సరఫరా సజావుగా వున్నదని కొరత లేదని వినియోగదారుల నుంచి ఫీడ్ బ్యాక్ ( అభిప్రాయం ) (సేకరించారు)తీసుకున్నారు.తహసీల్దార్ తో పాటుఆర్. ఐ సిరి వెన్నెల వీఆర్వో లు పాల్గొన్నారు. గ్యాస్ కొరత ఉందని ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు గ్యాస్ లభించడం లేదని గ్యాస్ కొరత ఉందని ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తప్పవని పశ్చిమ తహసిల్దార్ రిబ్కా రాణి హెచ్చరించారు. పశ్చిమ ప్రాంతంలో ఎప్పటికప్పుడు గ్యాస్ ఏజెన్సీల నుంచి పూ ర్తిస్థాయి సమాచారాన్ని తాసిల్దార్ సేకరిస్తున్నారు. ప్రజలందరూ పుకార్లు నమ్మవద్దని స్పష్టం చేశారు.

## ప్రజాభూమి డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



ప్రజా భూమి దినపత్రిక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా కృషి చేస్తోం దని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపా ల్ అన్నారు. బుధవారం ప్రజా భూమి డైరీ ని వారు లంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా భూమి పత్రిక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తమకు అధికారుల దృష్టికి తీసుకొని వస్తు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోతెలుగు దేశం నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అభినందన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం



మార్చి /11అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వీరమల్లు అభినందన ఆధ్వర్యంలో 50 వ డివిజన్ లో స్త్రీ" శక్తీ పంచకం "పేరిట ఆయుర్వేద వైద్యం శిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఒక మహిళా ఆరోగ్యం గా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యం ఉంటుందని ఆమె తెలిపారు స్త్రీ పంచకం అనేటువంటి నినాదంతో కార్యక్రమానికి ఎర్పాటు చెయ్యడం జరిగిందని ఆమె పేర్కొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా. ఆరోగ్యం భద్రత అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు విజయవంతం గా అమలు చేస్తున్నారని అన్నారు ప్రతి ఒక్క మహిళాకు పోషకాహారాన్ని తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడడం కోసం స్త్రీ శక్తి పంచకం అనే నినాదంతో రాష్ట్రం లోని అన్ని జిల్లాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఈలాంటి కార్యక్రమలు చెయ్యాడం అభినందనీయం విషయంలో అని అమె వివరించారు అఈ కార్యక్రమం లో కృష్ణ జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్. గుత్తికొండ రాజాబాబు కానూరు శేష మాధవి డాక్టర్ శుభకర ఆయుర్వేదిక్ రంగనాథ్ కుంభంపాటి మాధవి పంతం గజేంద్ర రామకృష్ణ సుబ్బారావు వెంకటరమణ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని ఆపద్బాంధవుడు 79వ సారి రక్తదానం

కస్తూరి విజయ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం



రక్తదానం అంటే కేవలం ఒక ప్రాణాన్ని కాపాడటం మాత్రమే కాదు, సమాజం పట్ల మనకున్న బాధ్యతను చాటిచెప్పడం. ఈ బాధ్యతను తన ఊపిరిగా మార్చుకున్నారు కస్తూరి విజయ్ కుమార్. ఫిబ్రవరి 26న ప్లేట్‌లెట్స్ దానం చేసిన ఆయన, విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా మరో ప్రాణం ఆపదలో ఉందంటే వెనకడుగు వేయలేదు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక యువతికి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా A+ve రక్తం కావాలని తెలియగానే, మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ పిలుపుకు స్పందించి నేడు తన 79వ సారి రక్తదానం చేశారు.కేవలం రెండు వారాల వ్యవధిలోనే మళ్ళీ ప్రాణదాతగా నిలవడం విజయ్ కుమార్ అంకితభావానికి, నిస్వార్థ సేవకు నిదర్శనం. యువతకు ఆయనో గొప్ప నిదర్శనం. రక్తం ఇచ్చే ప్రతి బొట్టులోనూ ఒక ఆశ ఉంటుంది, ఒక ప్రాణం నిలబడుతుంది. విజయ్ కుమార్. ఈ ప్రయాణం మరెందరికో స్ఫూర్తినివ్వాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని మనసారా ఆకాంక్షిద్దాం.శభాష్ విజయ్ కుమార్ మీ సేవా గుణం మరువలేనిది.

గమనిక : రక్తదానం మూడు నెలలకు ఒకసారి చేయవచ్చు, కానీ ప్లేట్‌లెట్స్ (Platelets) ప్రతి 10 రోజులకు ఒకసారి దానం చేయవచ్చు. ఈ విషయంపై అవగాహన పెంచుకుని మరిన్ని ప్రాణాలను కాపాడుదాం.